# శిష్టకరణం లేఖ

శిష్టకరణ సంఘం వారి వార్త లేఖ

సంపుటి 1, సంచిక 11 | అక్టోబర్, 2021 | పుటలు 26


## ఈ సంచికలో...


సమాజ వార్తావాహిని..............2

కీర్తి కిరీటాలు .................... 3-5

సంపాదకీయం ....................6

ముఖాముఖీ.........................6

బహిరంగ వేదిక ....................7

ఆలంబన క్షేత్రం................8, 9

సౌభ్రాతృత్వ పేజీలు

- తెలంగాణ.......................10
- ఆంధ్ర ప్రదేశ్ .............11-13
- ఒడిశా, పశ్చిమ బెంగాల్ .14
- ఛత్తీస్ గఢ్ ...............15, 16
- ఎ.ఐ.పి.ఎస్.కె.ఎ............ 17
- కలం స్నేహితులు .......18, 19

వివాహ వేదిక..................... 20

ప్రతిభాస్థలి.................... 21, 22

మన సంపదలు...................23

ఐక్యవేదిక విశేషాలు ............24

ఉపాధ్యాయుల దినం వార్తలు (ప్రత్యేక అనుబంధ సంచిక) .. 25, 26


## శిష్ట కరణాలు అంటే...

భారతదేశం లో ఈ రోజుకీ...

కార్యనిర్వాహక పరిపాలనదక్షులు గా వెలుగొందుతూ ప్రపంచ దేశాల్లో పేరు ప్రఖ్యాతులు ఉన్న నా జాతి.. శిష్టకరణ జాతి, భారతదేశం పరిపాలన రంగలో కర్మభూమి గా వెలుగుతుంది ఆనడానికి కారణం నా జాతి తర తరాలుగా చేస్తున్న త్యాగం.

ఎన్నో నియమనిబంధనలను, ఆచార వ్యవహారాలను నిష్ఠతో తూ.చా, తప్పకుండా పాటిస్తూ మన సాంప్రదాయాలను, సంస్కృతిని కింది తరాలకు అందిస్తూ వస్తుంది శిష్టకరణజాతి.

పేరుకే అగ్రవర్ణం.. ఏరోజు రాజ్యామేలింది లేదు.. భోగ భాగ్యాలు అనుభవించింది లేదు.. చరిత్రలో అందరూ నిస్వార్థంగా సేవ చేసిన వారే కనిపిస్తారు..

ఈ రోజు ఎక్కడ చూసినా సామాజిక రాజకీయలలో వివక్ష ఎదురుకుంటున్నారంటే ఆశ్చర్య పోనక్కరలేదు..

సమాజం లో కూడా హాస్య వస్తువుగా కరణం (కర్ణపోడు) గా మారాడు..

ఇలాంటి ప్రస్తుత పరిస్థితుల్లో తర తరాలుగా వస్తున్న కులవృత్తి అయిన (కర్ణీకం, లేఖన. బోధనా) పై ఇతరుల కన్ను పడింది. ఈ కుల వృత్తిలో ఇతరులను ప్రవేశపెట్టి ప్రభుత్వమే జోక్యంకలిగించుకోవడం (గ్రామాధికారులు నేటి సాంకేతిక విప్లవం లో ఈ వృత్తులకు విలువ లేదనుకోండి) ఇతర కులవృత్తుల పట్ల ప్రభుత్వాలు వేలు పెట్టగలవా?

ఇప్పటికే చదువుకుందామంటే రిజర్వేషన్లతో అవకాశాలు కోల్పోయి.. కులవృత్తి అయినా చేసుకుందామంటే అది పూర్తిగా మంట కలిసి పోయింది. పోనీ ఒకరికి ఒకరు సహాయ పడి నా జాతి అభివృద్ధి వైపు పయనించాలని నా ఆశయానికి నా కులంలో నా బంధువులే (కుహనా మేధావులు) ఆ... ఇప్పుడు ఎవరు చూస్తారు ఈ జాతి.... మతం.... అంటూ సాగదీత అభిప్రాయాలకు ఇంకొంత మంది వంత పాడడం.



ఇదంతా చూస్తుంటే మన జాతి సంస్కృతి, సాంప్రదాయాలను అభివృద్ధి పదం వైపు మనమే దెబ్బతీసే కుట్రకు మనమే ప్రోత్సహించే కుట్ర ఏమైనా జరుగుతుందా అన్న అనుమానం కలుగుతోంది.. కనుక ఎక్కడ ఉన్నా ఎంత పేదరికంతో మగ్గుతున్న ఏహ్య బావంతో చులకన భావంతో చూడకుండా నా జాతి వాడిని జై కొడదాం.. చేయి చేయి కలుపుదాం..

జై శిష్టకరణం! జై.. జై.. శిష్టకరణం!

*మీ అందరివాడు..*

*హరిబాబు బలివాడ*

## కొన్ని అస్వీకారాలు

ఈ పత్రిక శిష్టకరణ సంఘానికి చెందిన ఒక స్వచ్ఛంద బృందం, శిష్టకరణం డిజిటల్ టీమ్ వారి ప్రచురణ. ఒక స్వచ్ఛంద గ్రూపు ప్రచురణగా, ఏ ఇతర అసోసియేషన్ తో ఎలాంటి అనుబంధం లేకపోగా, ఇది వాస్తవానికి, మన సమాజంయొక్క అన్ని అసోసియేషన్ లు మరియు గ్రూపుల నుంచి అప్ డేట్ లను మీకు తీసుకురావడానికి ప్రయత్నిస్తుంది.

ఈ పత్రికకు సంబంధించిన ఒక అంశం, చట్టబద్ధమైన నమోదు (రిజిస్ట్రేషన్) చేయడం గురుంచి చూస్తున్నాం. మా ప్రాథమిక అంచనా ప్రకారం ఈ పత్రికకు, 4 ముఖ్య కారణాల వల్ల, రిజిస్ట్రేషన్ అవసరం లేదు: (1) ఇది ఒక అంకాత్మక పత్రిక (డిజిటల్ మ్యాగజైన్), దీని కొరకు ప్రస్తుతం ఎలాంటి ప్రభుత్వ నిబంధనలు లేవు, (2) ఇది ముద్రిత పత్రిక కాదు, దేనికైతే RNI (రిజిస్ట్రార్ ఆఫ్ న్యూస్పేపర్స్ ఫర్ ఇండియా) యొక్క ఆమోదం అవసరం అవుతుంది (3) ఇది వాణిజ్య కార్యకలాపం కాదు, కేవలం మన సంఘం సభ్యుల సహకార స్వచ్ఛంద ప్రయత్నం, మరియు (4) ఇది ప్రైవేట్ ప్రసరణ కొరకు మాత్రమే, అంటే ఇది శిష్టకరణం సంఘ సభ్యులకు మాత్రమే ఉద్దేశించబడింది. అయితే, ఈ విషయంలో మేం సలహా తీసుకొనేందుకు సిద్ధంగా ఉన్నాం. స్పష్టత ఉంటే అన్ని చట్టబద్ధమైన ఆవశ్యకతలకు కట్టుబడి ఉంటామని పునరుద్ఘాటిస్తున్నాం.

ఇక ఇందులో ప్రచురించిన విషయాలకు వస్తే, ప్రతి విషయమూ, ప్రకటనలతో సహా, పబ్లిషింగ్ టీమ్ కు ఎలాంటి వాణిజ్య ప్రయోజనం లేకుండా ప్రచురింప బడుతుంది. ప్రతి విషయం మన సంఘ సభ్యుల నుంచి స్వచ్ఛందంగా వచ్చినవే, లేదా న్యూస్ మీడియా మరియు సోషల్ మీడియా (ఫేస్ బుక్, వాట్సాప్ వగైరా) లాంటి పబ్లిక్ డొమైన్ లో ఉన్న వనరుల నుంచి వచ్చినవి మాత్రమే. ఏ విషయం మీదైనా మీకు ఏవైనా అభ్యంతరం ఉన్నట్లయితే, దయచేసి ఐక్యవేదిక డిజిటల్ టీమ్ ని సంప్రదించండి (వారి వివరాలు పేజీ 14లో).

# సమాజ వార్తావాహిని

## అఖిలభారత మహాసభలో శిష్టకరణ నాయకులు

మాజీ పార్లమెంటు సభ్యులు శ్రీ ఆర్ కె సిన్హా గారి 71 వ జన్మదినవేడుకలు సందర్భంగా అఖిలభారత సమాజ మహాసభ ఉత్తరాఖండ్ లోని డెహ్రాడూన్ లో నిర్వహించిన మాజీకేంద్రమంత్రి మరియు అధ్యక్షులు శ్రీ సుబోధ్ కాంత్ సహాయ్ గారి ఆహ్వానం మేరకు 21-9-2021 నుంచి 23-9-2021 మూడురోజులు ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి ప్రత్యేక ఆహ్వానితులుగా మన శిష్టకరణ నాయకులు, జాతీయ శిష్టకరణ ఓబిసి సాధనసమితి కన్వీనరు అయిన శ్రీ డి వి కృష్ణారావు గారు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శిష్టకరణ ఓబిసి సాధనసమితి కో-కన్వీనరు శ్రీ బి ఆర్ యమ్ పాత్రో గారు హాజరైన సందర్భంగా మా హృదయపూర్వక శుభాకాంక్షలు.



## ఎన్ సిబిసి వార్షికోత్సవ సమావేశం

26 సెప్టెంబర్ 2021 వ తేదీన, రాజ్యాంగ ప్రతిపత్తి తో కూడిన జాతీయ వెనుక బడిన తరగతుల కమీషన్ ఏర్పాటు జరిగి,2సంవత్సరములు ముగిసిన సందర్భంగా హైదరాబాద్ లోని విశ్వేశ్వరయ్య భవన్ లో సమావేశం జరిగినది

జాతీయవెనుకబడిన కులాల కమీషన్ వారు నిర్వహించిన ఈ సమావేశం లో మన కులాన్ని కేంద్ర ఓ బి సి జాబితాలో చేర్చుట గురించి, ఇంతవరకు జరిగిన అభివృద్ధి, తదుపరి చర్యగా పార్లమెంట్ లో బిల్లును ప్రవేశపెట్టుట గురించి చర్చించి, వినతి పత్రం సమర్పించిన శిష్ట కరణ జాతీయ ఓ బి సి సాధన కమిటీ కన్వీనర్ శ్రీ డి.వికృష్ణా రావు గారు, శిష్ట కరణ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ బర్లి విజయ కుమార్, అడిషనల్ ప్రధాన కార్యదర్శి శ్రీ డొంకాడ అనంత ప్రసాద్, శ్రీమతి అరసాడ సత్యలక్ష్మి, శ్రీ డబ్బీరు పార్థ సారథి, శ్రీ కొట్టక్కి వెంకటేశ్వర రావు, శ్రీ పోలాకి తిరుపతి రావు, శ్రీ డబ్బీరు సంతోష్, శ్రీ అలువాడ హరి కిషోర్, శ్రీ పక్కి ఢిల్లీ శంకర్ పట్నాయక్, శ్రీ రబీ పట్నాయక్ మరియు శిష్ట కరణ ఐక్య వేదిక సభ్యులు శ్రీ మంత్రి నరసింహ రావు, శ్రీ





దశమంత్రి నరేష్, శ్రీ శేఖరమంత్రి నరహరి.

ఫ్లాష్..... ఫ్లాష్.... ఫ్లాష్ తదుపరి చర్చలో మన శిష్ట కరణ సమాజానికి ఓబీసీ లో చేర్చే ప్రక్రియ పూర్తయిందని, అతిత్వరలో శిష్ట కరణం సమాజం ఓబీసీ లో చేరుతుందని, శ్రీ భగవాన్ లాల్ సహని గారు ఛైర్మన్, ఎన్ సి బి సి తెలియ చేసారు.

ఈ సమావేశానికి ఎన్ సి బి సి ఛైర్మన్ శ్రీ భగవాన్ లాల్ సహని, ఎన్ సి బి సి సభ్యుడు శ్రీ తల్లోజు ఆచారి లతో పాటు, తెలంగాణ గవర్నర్ శ్రీమతి తమిళశై సౌందర రాజన్ గారు, హర్యానా గవర్నర్ శ్రీ బండారు దత్తాత్రేయ గారు, కేంద్ర టూరిజం శాఖ మంత్రి శ్రీ కిషన్ రెడ్డి గారు, ఎన్ సి బి సి సెక్రటరీ శ్రీ ఆనంద్ కుమార్ గార్లు హాజరు అయ్యారు.

*- డొంకాడ ఆనంత ప్రసాద్ మరియు జె వి చంద్రబాబు*

## ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి కి సన్మానం

డేహారాడున్ లో ఉత్తరాఖండ్ గౌరవ ముఖ్యమంత్రి శ్రీయుత పుష్కర్ సింగ్ ధామి గారి కి సన్మానం చేస్తున్న ఓబీసీ జాతీయ కన్వీనర్ కృష్ణా రావు శిష్ట కరణం గారు, (ఆ.ప్ర) ఓబీసీ కో కన్వీనర్ బి.ఆర్.యం. పాత్రో గారు తిరుపతి రావు గారు కేంద్ర మాజీ హోం మంత్రి వర్యులు శ్రీ సుభోధ్ కాంత్ సహాయి... కేంద్ర మాజీ కేంద్ర మంత్రి వర్యులు శ్రీ ఆర్.కె సిన్హ గారు.



## సినీ ఎంటర్ టైన్ మెంటు ఫీల్డులో ఉన్న మన శిష్టకరణలు

పద్మశ్రీ సినిమాకి సాంగ్స్ వీడియో మిక్సింగ్ సహకరించిన హైదరాబాద్ లో గల షేడ్స్ స్టూడియో ఓనర్ శ్రీ బలివాడ దేవిప్రసాద్ (రీసెంట్ గా రిలీజ్ అయిన తెలుగు సినిమా కనబడుటలేదు చిత్రం నిర్మాత ప్రొడ్యూసర్) గారు ఈనెల 9వ తేదీన సెంటిమెంట్ గా అనగా తొమ్మిదో నెల 9వ తేదీ 09:09 కు 9 సరికొత్త ప్రాజెక్టులను అనౌన్స్ చేశారు. ఆ తొమ్మిది ప్రాజెక్టులలో 1) మూడు తెలుగు సినిమాలు 2) మూడు వెబ్ సిరీస్ ఛానెల్స్ 3) మూడు యూట్యూబ్ చానల్స్ వీటి ఆవిష్కరణకు తొమ్మిది మంది సెలబ్రిటీలను ముఖ్యఅతిథులుగా ఆహ్వానించారు. వారిలో ప్రముఖ సినీ మ్యూజిక్ డైరెక్టర్ శ్రీ ఆర్ పి.పట్నాయక్ గారు నా బాల్య మిత్రుడు సినీ డైరెక్టర్ శ్రీ సదాశివుని శ్రీనివాస్ పట్నాయక్ (ఎస్ ఎస్ పట్నాయక్ ) గార్లు ఉన్నారు శ్రీ శ్రీనివాస్ పట్నాయక్ గారు మాట్లాడుతూ రచయిత దర్శకునిగా నేను కూడా ఒక చీఫ్ గెస్ట్ గా ఉండడం పైగా షేడ్స్ మ్యూజిక్ యూట్యూబ్ ఛానల్ ని నాచే ఆవిష్కరణ చేయించడం నాకు చాలా గర్వంగా ఉంది అన్నారు.






# కీర్తి కిరీటాలు

## షణ్ముఖ ప్రియకు "విశ్వ గాన ప్రియ" బిరుదు

ఇండియన్ ఐడల్ ఫైనలిస్ట్ షణ్ముఖ ప్రియకు ఈ నెల 5వ తేదీన విశ్వ గాన ప్రియ బిరుదుతో పాటు వండర్ బుక్ ఆఫ్ రికార్డ్సులో యంగస్ట్ సింగర్ ఆఫ్ ఇండియా అవార్డును అందజేచేశారు ఈ వివరాలు నిర్వహకుడు వీరుమామ తెలిపారు. విశాఖ నగరంలోని ఓ హోటల్‌లో శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వేడుకులకు రాష్ట్ర మంత్రులు ముత్తంశెట్టి శ్రీనివాస రావు, ఎస్.అప్పలరాజు, ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ, మేయర్ హరివెంకట కుమారి, తదితరు లు పాల్గొన్నారు

ఆరోజు సాయంత్రం 5 గంటలకు హోటల్ ఫోర్ పాయింట్ లో ఈ వేడుకను నిర్వహించిన విజయ కుమార్ మాట్లాడుతూ షణ్ముఖ ప్రియకు తమ సంస్థ నుంచి పది లక్షలు విలువైన 108 చదరపు గజాల స్థలం బహుమతిగా ఇస్తున్నట్లు తెలిపారు.




## ప్రభాకర్ గారి హైకూ ఫోటోకి బహుమతి

శ్రీ శేఖర మంత్రి ప్రభాకర్ గారికి హైకూ క్లబ్ సమూహంలో నా ఫొటో హైకూ కి ద్వితీయ బహుమతి వచ్చింది. ఫొటో తో పాటు న్యాయ నిర్ణేత చిత్తలూరి గారి విశ్లేషణ

అగమ్య గమ్యం
బతుకు తెడ్డు వేస్తూ
రాయిలాంటి నదిలో....
- శేఖరమంత్రి

రాయి లాంటి నదిలో అన్న దగ్గర కొత్త ఊహని పరిచయం చేసి ప్రేమలో పడేశాడీ కవి. రాయిలాంటి నది అంటే మంచుతో గడ్డకట్టిన నది కావచ్చు లేదా ప్రయాణానికి సహకరించని జియోగ్రాఫికల్ ఫీచర్స్ తో వున్న నదీ కావచ్చు అనే ఊహలకు ఇవ్వటం ద్వారా మనల్ని కట్టిపడేస్తాడీకవి. గమ్యమనేది స్పష్టంగా లేని వాతావరణంలో ప్రయాణం తప్పదు. బతుకు తెడ్డు ఆడిస్తూ ముందుకు సాగక తప్పదు అనే జీవిత పాఠాన్నీఅంతర్లీనంగా ప్రబోధించిన హైకూ ఇది. కవి శేఖర మంత్రి ప్రభాకర్ గారికి లేఖ అభినందనలు.



## క్రికెట్ ట్రోఫీ గెలుచుకున్న శ్రీ శివ భార్గవ బృందం




26-12-2020 న బిట్స్ కళాశాల మైదానంలో విశాఖపట్నంలో జరిగిన క్రికెట్ టోర్నమెంట్‌లో ఛాంపియన్‌గా నిలిచినందుకు ఇండియన్ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ శ్రీ సదాశివుని శివ భార్గవ్ మరియు అతనిబృందాన్ని అభినందిద్దాం. ఈ క్రికెట్ టోర్నమెంట్‌ను ఇండియన్ బ్యాంక్ ఆఫీసర్స్ అసోసియేషన్ (ఏపీ) నిర్వహించింది, ఇందులో మూడు జట్లు ఫైనల్స్‌కు చేరుకున్నాయి మరియు కెప్టెన్‌గా శ్రీ శివ భార్గవ్ నాయకత్వం వహించిన జట్టు టోర్నమెంట్‌ను గెలుచుకుంది. ఈ ట్రోఫీని ఇండియన్ బ్యాంక్ డిప్యూటీ జనరల్ మేనేజర్ శ్రీ రామ్ కుమార్ దాస్ గారు అందజేశారు.

వీరు విశాఖపట్నానికి చెందిన శ్రీ సదాశివుని లక్ష్మణరావు గారి కుమారుడవడం గర్వకారణం.

## ఎల్ ఐసిలో అద్భుతమైన పనితీరు

2020-21 సంవత్సరంలో తన పనితీరు కోసం వారి ఉన్నత అధికారుల నుండి ప్రశంసలు అందుకున్న విజయనగరం జిల్లాలోని పార్వతీపురం బ్రాంచ్, ఎల్ఐసి ఆఫ్ ఇండియా, అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ శ్రీ డబ్బీరు వెంకటరమణ మూర్తి గారిని అభినందిద్దాం.




## శ్రీ శివాజీపట్నాయక్ కు గౌరవ డాక్టరేట్

మన శిష్టకరణప్రముఖ సభ్యులు , కవి, సాహితీకారులు శ్రీ పొట్నూరు సింహాచలం ఉరఫ్ లయన్ శివాజీపట్నాయక్ గారికి భరత్ వర్చువల్ యూనివర్సిటీ ఫర్ పీస్ అండ్ ఎడ్యుకేషన్, న్యూఢిల్లీ వారు గౌరవ డాక్టరేట్ ప్రదానంచేస్తున్న సందర్భంగా అభినందనలు తెలియజేద్దాం.



Bharath Virtual University For Peace And Education

www.bharathvirtualuniversity.com

Ref: BVUP/HD/335/85

Date: 25th August 2021

To:

P. Simhachalam
Teacher,
Vishakhapatnam, District.

Dear Sir/Madam,

Sub: Regarding "Honorary Doctorate "[Honoris Causa] and Life Time Achievement Award ceremony for Individual on 25th Sept 2021

The Academic Council of BHARATH VIRTUAL UNIVERSITY FOR PEACE AND EDUCATION is happy to inform you that your application has been considered by the evaluation board and recommended for achievement and awarded "Honorary Doctorate "[Honoris Causa] with your specialization.

The Award ceremony will be held at Good Shepherd Auditorium on 25th Sept 2021 between 09:30am to 1:30pm, Residency Road, Richmond Town, Bangalore 560025.

We are happy to invite you to participate along with your family members and friend's in the Award Ceremony.

With Best Wishes,


Sincerely Yours

Chairman

Bharath Virtual University for Peace and Education

## శ్రీ రవీంద్రనాథ్ కవితకు అవార్డ్

అనంతపురంలో 26-9-2021 నాడు మన శిష్టకరణ కవివరేణ్యులు పార్వతీపురం వాస్తవ్యులు శ్రీ పక్కి రవీంద్రనాథ్ గారు వారి "పక్షితనాన్ని కలగంటూ" కవితా సంకలనంకోసం అవార్డును అందుకోబోతున్నందుకు అభినందనలు తెలియజేద్దాం



# కీర్తి కిరీటాలు

## మిస్ టిజిపిసి పోటీలో టాప్ 72లో మిస్ సంజన

మిస్ సంజన శేఖరంత్రి భారత మిస్ టిజిపిసి సీజన్ 10 పోటీలో టాప్ 72 లో నిలిచింది. ఆమె నోయిడా నుండి ఏరోస్పేస్ ఇంజనీరింగ్ చదువుతోంది. శ్రీ వేణుగోపాల్ శేఖరమంత్రి మరియు శ్రీమతి సుజాతవప్పంగి కుమార్తె.

ఆమె ఇప్పుడు ఆన్ లైన్ పోల్ ద్వారా టాప్ 12 స్థానం కోసం పోటీ పడుతోంది. మీరు ప్రతి గంటకు ఒక ఓటు చొప్పున, దిగువ లింక్ వద్ద మీ ఓటును వేయవచ్చు.

https://thegreatpageantcommunity.com/2021/09/18/episode-1-indias-miss-tgpc-season-10-meet-the-contestants/




## ఎంసెట్ విజేత చి॥ చౌదరి సత్యనారాయణ

కోటబొమ్మాళి గ్రామానికి చెందిన మన శిష్టకరణ ఆణిముత్యం చి॥ చౌదరి సత్యనారాయణ., తండ్రి శ్రీ చౌదరి రాము. ఆంధ్రప్రదేశ్ ఎంసెట్ లో 142 వ ర్యాంక్ ను తెలంగాణ ఎంసెట్ లో 377 వ ర్యాంకును సాధించారు. అలాగే ఇంటర్ లో 970 మార్కులను సాధించారు. అలాగే నీట్ పరీక్షలో కూడా మంచి ర్యాంక్ ను సాధించాలని కోరుకుంటూ, అభినందనలు తెలియజేస్తున్నాము.



## సుచిత్ర గారికి గౌరవ డాక్టరేట్


విశాఖపట్నం అక్కయ్యపాలెంలో మూగ మరియు బధిరుల సేవకు ప్రజ్వలవాణి స్వచ్ఛంధసంస్థను నడుపుతున్న డాక్టర్ కంఠిమహంతి సుచిత్ర గారికి హార్వెస్ట్ బైబిల్ యూనివర్సిటీ వారు విజయవాడలో జరిగిన కార్యక్రమంలో అత్యున్నతమైన డాక్టరేట్ (డాక్టర్ ఆఫ్ సోషల్ వర్క్) ను ప్రదానం చేసినందకు అభినందనలు తెలియజేస్తున్నాము...

ఇటువంటి మరెన్నో అవార్డులు అందుకోవాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నాము.. మీరు మా అందరికి గర్వకారణం.స్పూర్తిదాయకం.




## డాక్టర్ రఘురామపాత్రుని రాధా గారి వ్యాసం ప్రచురణ

అంతర్జాతీయ వాణిజ్యరంగ నిపుణురాలు, మన శిష్టకరణ విద్యావేత్త డాక్టర్ రఘురామపాత్రుని రాధా గారు ఇంటర్నేషనల్ ట్రేడ్ మరియు మోదీ అమెరికా పర్యటన విషయం మీద వ్రాసిన చక్కని వ్యాసం "కీలకమలుపులో అగ్రదౌత్యం" ఈనాడు 22-9-2021 నాటి దినపత్రికలో ప్రచురించబడినది. హృదయపూర్వక అభినందనలు.



ఈనాడు — బుధవారం సెప్టెంబరు 22, 2021

# కీలక మలుపులో అగ్ర దౌత్యం

'ఆకస్' అవతరణ

ప్రధాని అమెరికా పర్యటనపై సర్వత్రా ఆసక్తి

ఉగ్రవాదంపై ఆందోళన

చైనాపై చర్చలు

(రచయిత్రి- అంతర్జాతీయ వాణిజ్య రంగ నిపుణురాలు)

## శ్రీమతి జన్నుమహంతి లక్ష్మిగారికి అవార్డు

శ్రీమతి లక్ష్మి జన్నుమహంతి (శ్రీ జన్నుమహంతి శ్రీనివాస రావు గారి భార్య, మరియు దివంగత శ్రీ కె.శే. భట్లన్న వెంకటాద్రి రావు గారి కూతురు) ఈ సంవత్సరం 'ఆచార్య శిక్ష సమ్మాన్' పురస్కారాన్ని ప్రదానం చేశారు.





# కీర్తి కిరీటాలు

## చి॥ రిషి భట్లంకి U18 జాతీయ టెన్నిస్ ఛాంపియన్‌షిప్

చి॥ రిషి (శ్రీ భట్లంకి ప్రకాష్ కుమారుడు, కీ.శే. భట్లంకి వెంకట్రావు గారి మనుమడు), టెన్నిస్‌లో యూ18 జాతీయ ఛాంపియన్‌షిప్ సిరీస్ 7 సింగిల్స్ మరియు డబుల్స్ గెలుచుకున్నాడు. లేఖ తరుపు అభినందనలు.

*- జె వి చంద్రబాబు*




## ఒలింపియాడ్స్ లో సుజీవ్ ప్రతిభ



లేఖ ముందుగా చిన్నారి సుజీవ్ సాధించిన విజయాల కు గాను అభినందనలు తెలియజేస్తూ, ఈ చిరంజీవి ప్రతిభా పాటవాలని సగౌరవంగా మీ అందరితోనూ పంచుకుంటోంది. తొమ్మిదేళ్ల సుజీవ్ నారాయణ ఒలింపియాడ్, చెన్నై పాఠశాలలో 5వ తరగతి చదువుతున్నాడు. ఫిబ్రవరి' 21 లో ప్రతిష్ఠాత్మక సి ఎన్ ఏ పి ఎస్ నిర్వహించిన ఒలింపియాడ్ పరీక్షల్లో చక్కని ప్రతిభ కనపరిచాడు. ఇస్కో (ఇంటర్నేషనల్ స్టాండర్డ్ నాలెడ్జ్ ఒలింపియాడ్) లో జాతీయ స్థాయిలో 1 వ రాంక్ సాధించి లెనోవా ట్యాబ్ బహుమతిగా పొందాడు. ఇస్సో (ఇంటర్నేషనల్ స్టాండర్డ్ సైన్స్ ఒలింపియాడ్) రాష్ట్ర స్థాయి లో 1 వ ర్యాంక్ & జాతీయ స్థాయిలో 5 వ ర్యాంక్ ఇస్మో (ఇంటర్నేషనల్ స్టాండర్డ్ మ్యాథ్ ఒలింపియాడ్) రాష్ట్ర స్థాయిలో 3 వ ర్యాంక్ & జాతీయ స్థాయిలో 12 వ ర్యాంక్ సాధించాడు

ఈ బుడతడు శ్రీ రాయగడ శ్రవణ్ కుమార్ పట్నాయక్, డొంకాడ యామిని గార్ల ద్వితీయ సంతానం. పితామహులు రాయగడ ప్రభాకర రావు, నాయనమ్మ గొడబ మాలతి శ్రీకాకుళం లో ఉంటున్నారు. మాతామహులు లైన శ్రీ డొంకాడ కైలాస రావు, అమ్మమ్మ రాయగడ శారదాంబ విశాఖపట్నం లో ఉంటున్నారు.

## శ్రీ బలివాడ సత్య రావు లయన్స్ క్లబ్ కు ఎన్నిక

గాజువాక లయన్సు క్లబ్ 2021-2022 సంవత్సరం నకు గాను కొత్తగా ఎన్నికైన సభ్యులతో పాటు నూతన సభ్యులు గా శ్రీ బలివాడ సత్యారావు చే ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా లయన్సుక్లబ్ వాచ్ మేన్ బార్య గుండె చికిత్స నిమిత్తం 15000/- రూ మరియు ఆక్సిజన్ సిలండరు మాస్కులు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమం ముఖ్య అతిధిగా పూర్వపు జిల్లా గవర్నర్ ఆలపాటి సుబ్బారావు, లయన్ అచ్యుతరావు, లయన్ శ్రీధర్ గారి పర్యవేక్షణలో జరిగింది.



## శ్రీ రామకృష్ణ పట్నాయక్ ను సత్కరించిన ఐడిఎస్ టి

65 ఏళ్ల శ్రీ రామకృష్ణ పట్నాయక్ పదవీ విరమణ తర్వాత ఐ.డి.ఎస్.టి కి తన నిరంతర సేవలను పొడిగించినందుకు హైదరాబాద్ లోని ఐ.డి.ఎస్.టి (ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిఫెన్స్ సైంటిస్ట్స్ & టెక్నాలజీస్) 2021 సెప్టెంబర్ 16న సత్కరించారు.



శ్రీ పట్నాయక్ రాయ్ పూర్ లోని గవర్నమెంట్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (ప్రస్తుతం ఎన్ ఐటి, రాయ్ పూర్, ఛత్తీస్ గఢ్) కు చెందినవారు. అతను 1989 లో రక్షణ మంత్రిత్వ శాఖలో (రక్షణ పరిశోధన మరియు అభివృద్ధి సంస్థ) చేరాడు మరియు భారత ప్రభుత్వ సంయుక్త కార్యదర్శికి సమానమైన డైరెక్టర్ ఇన్ స్ట్రుమెంటేషన్, సైంటిస్ట్ జి గా 2016 లో పదవీ విరమణ చేశాడు. తన పదవీకాలంలో, అతను వివిధ కమ్యూనికేషన్ సౌకర్యాలను ఏర్పాటు చేయడంలో బృందాలకు నాయకత్వం వహించాడు మరియు మొబైల్ కమ్యూనికేషన్ వ్యవస్థలను అభివృద్ధి చేశాడు. ఇస్రో (ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్) ద్వారా మంగళ్ యాన్ మిషన్ (మామ్)కు టీమ్ మెంబర్ గా పనిచేశారు. ఆయనకు దివంగత శ్రీ అబ్దుల్ కలాం సర్ తో పనిచేసే అవకాశం లభించింది.

తన జీవితకాలంలో, అతను భారతదేశంలోని అస్సాం, పశ్చిమ బెంగాల్, మధ్యప్రదేశ్, ఒడిషా, ఎ.పి, తెలంగాణ వంటి వివిధ రాష్ట్రాలకు ప్రయాణించే అవకాశాన్ని పొందాడు మరియు అధికారిక పనిపై అమెరికా, ఇజ్రాయిల్ మరియు ఫిజీలను సందర్శించాడు, ఇది అతన్ని వివిధ పరిస్థితులు మరియు సంస్కృతులకు అత్యంత అనుకూలమైనదిగా చేసింది. ఆయన దివంగత శ్రీ కొండవలస నరసింహులు పట్నాయక్ మరియు దివంగత శ్రీ లలితంబ పట్నాయక్ (మంత్రి కుటుంబం) కుమారుడు. అతని భార్య శ్రీమతి పద్మ పట్నాయక్ .). అతని పిల్లలు సాయి అభిషేక్ మరియు సాయి అభిలాష్ ప్రస్తుతం కెనడాలో పనిచేస్తున్నారు.

'లేఖ' బృందం అతని గురించి పంచుకోవడం సంతోషంగా ఉంది.

*- సంకలనం: వందన ఆదివిష్ణు*

## ఎల్ఐసి ప్రైవేటీకరణపై శ్రీమతి సంధ్య రాజ్ టీవీ ఇంటర్వ్యూ




అన్ని జాతీయం చేయబడిన బీమా రంగాలను మరియు రైల్వేలు & స్టీల్ ప్లాంట్ల వంటి ఇతర ప్రఖ్యాత రంగాలను ప్రైవేటీకరించాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఎల్ ఐ సి తన అద్భుతమైన ఉనికికి 65 సంవత్సరాలు పూర్తి చేసుకుంది. ఇది అత్యుత్తమ ఆర్థిక సంస్థగా మరియు భారతీయ ఆర్థిక వ్యవస్థకు జీవనాడిగా నిలిచింది. కాబట్టి, బీమా ఉద్యోగులందరూ ఈ తిరోగమన చర్యకు వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నారు. ప్రైవేటీకరణ లేదు, ఐపిఒలేదు & ప్రభుత్వ రంగాలను రక్షించండి. అనేక మంది ఆర్థికవేత్తలు మరియు ప్రతి పౌరుడి నుండి ప్రముఖ పౌరులు కూడా ఈ చర్యపై ఆందోళన వ్యక్తం చేశారు.

ఈ విషయంలో, ఎల్ ఐ సి నుండి శ్రీమతి సంధ్య రాజ్, టీవీ ఛానల్, న్యూస్ 24, ఛత్తీస్‌గఢ్ ద్వారా ఇంటర్వ్యూ చేయబడింది. 100 కోట్లకు పైగా పాలసీ హోల్డర్లుఎల్ ఐ సి గొడుగు కింద విశ్వాసం మరియు భీమా కలిగి ఉన్నారు. ప్రైవేటీకరణ జరిగితే, సామాన్యులు మరియు ప్రభుత్వ ఉద్యోగుల ఉద్యోగ భద్రత ప్రమాదంలో పడుతుంది. ఎల్ ఐ సి యొక్క లోగో మరియు ట్యాగ్ లైన్, "జీవన్ కే సాథ్ భీ .... అవుర్ జీవన్ కే బాద్ భీ ... " అనే అర్థం నుండి ఆమె అందంగా వ్యక్తీకరించింది. ప్రభుత్వ రంగాలలో బీమా భద్రత ప్రైవేట్ రంగాలలో సాధించబడదు. ప్రైవేట్ రంగాలలో క్రమబద్ధమైన మార్గాల గురించి అడిగినప్పుడు, ఆమె చెప్పింది, "మంచి డెకర్ మరియు సిస్టమ్ ఉండవచ్చు కానీ క్లెయిమ్ చేసిన చెల్లింపులను పొందడానికి గ్యారెంటీ లేదు."

*- సంకలనం వందన ఆదివిష్ణువు*

## సంపాదకీయం

### గణేశ స్ఫూర్తి

శిష్టకరణ బంధువులందరికి.. హృదయ పూర్వక నమస్సుమాంజలి

ఈ నెల వినాయక చవితి తో పండగల హడావుడి మొదలు ఆ య్యింది.

కోవిడ్ ఎక్కడోదగ్గర పొంచి ఉంది కాబట్టి మనబంధువులు అందరూ జాగ్రత్తలు పాటిస్తూసుఖసంతోషాలతో పండుగలను ఆనందించగలరని "లేఖ"ఆశిస్తోంది.



ఈ నెలలో వినాయక చవితి పూజ విధానం మన అందరికి తెలుసు..కానీ వినాయకడు నుంచి మనం మన పిల్లలు నేర్చుకో తగ్గ కొన్ని విలువలు గురుంచి మీతో మాట్లాడదలచుకున్నాను.

తల్లి సంకల్పశక్తి చాలా బలమైంది..వసువు నుంచి తయారు చేయడం,మరలా జీవం పొందటం అది సంకల్ప శక్తి విజయం.

గణాధిపత్యం కోసం సోదరుడితో పోటీ పడి,తల్లితండ్రుల సేవ కోటి తీర్థాలు కంటే ఎక్కువని ఋజువుచేశాడు.

వాహనము మూషికం,భారీ కాయము తన దగ్గర ఉన్న వనరుల తో ఎలా విజయాలు సాధించ వచ్చో తెలుపుతుంది.

ఇలా ఆలోచిస్తూ పోతే వినాయకుడి ప్రతి అవయవం ఎదో ఒక నైతికతను తెలుపుతుంది..

ముఖ్యముగా మన శిష్టకరణ యువతరం,భావితరం

పైన చెప్పినట్లన దగ్గర ఉన్న ప్రస్తుత వనరుల తో ,ఎన్ని ఒడుదుకులున్న విజయసోపానాలు ఎక్కుతూ తన కి ఈ జన్మ నిచ్చిన తల్లితండ్రుల ను సేవిస్తూ!

అభ్యుదవదంలో యువత దూసుకుపోతారని "లేఖ"ఆకాక్షిస్తుంది.

*- జె వి చంద్రబాబు*

## ముఖాముఖీ

### నేనేమిటి నాకింత విలువేంటి....

మనందరికీ సుపరిచితులైన గాజువాక వాస్తవ్యులు బలివాడ సత్యారావు గారు ఈరోజు మన లేఖతో ముచ్చటించవలసిందిగా కోరడమయ్యింది. ఇంటర్వ్యూ యొక్క సారాంశాలు:

***మేము ముందుగా మీ కుటుంబం మరియు మీ జీవిత ప్రయాణం గురించి తెలుసుకోవాలి అనుకుంటున్నాం.***

నాన్న రిటైర్ అయినప్పుడు నేను ఆమదాలవలసలో ఇంటర్‌లో ఉన్నాను. నేను కరస్పాండెన్స్ కోర్సు ద్వారా గ్రాడ్యుయేషన్ పూర్తి చేసాను. దృష్టి లేదా దిశ లేని ఆ రోజుల్లో, నేను పీర్లెస్, సహారా ఏజెన్సీలలో పనిచేయడం ప్రారంభించాను. తరువాత, నేను 1985 లో వివాహం చేసుకున్నాను. నా కంపెనీ, కాల్-ఆన్ ఇన్సూమెంట్స్, లో మార్కెటింగ్ లక్ష్యాలను సాధించినందుకు 2003, 2004, 2005 లో మూడు సంవత్సరాల పాటు నాకు 200 గ్రాముల బంగారం మరియు రూ .30,000 బహుమతిగా అందించారు.

***శిష్టకరణం సమాజానికి మీరు చేసిన సేవలు గురించి చెప్పండి***

మన సంఘానికి నా సేవల గురించి చెప్పాలంటే, నేను గాజువాక శిష్టకరణం అసోసియేషన్‌లో జీవితకాల సభ్యుడిని మరియు అసోసియేట్ ప్రెసిడెంట్ పోర్ట్‌ఫోలియోను కూడా కలిగి ఉన్నాను. కావలసిన వారికీ సహాయం చేసే చెయ్యి అందించడం ద్వారా నేను సామాజిక సేవ చేస్తాను. మహమ్మారి కాలంలో నేను ఒక లక్ష రూపాయలకు పైగా ఖర్చు చేసాను. నేను పంతులుపేట దేవత చెవుటమ్మ అమ్మవారికి ఎలక్ట్రానిక్ వెయిటింగ్ మెషిన్ మరియు రూ .15,000/- కూడా విరాళంగా ఇచ్చాను మరియు అలా చేయడం నాకు ఆశీర్వాదంగా భావిస్తున్నాను.

***సంచలనం సృష్టించిన "కలం స్నేహితులు" గురించి తెలియజేయండి.***

నేను వాట్సాప్ గ్రూప్ " కలం స్నేహితులు " వ్యవస్థాపకుడిని. ఇది కవితా కళలకు ఒక వేదిక. మనశిష్టకరణసమాజం నుండి చాలా మంది సాహిత్య ప్రియులు నభూతో నభవిష్యత్ గా అభిమానించే భాషా క్రమశిక్షణతో ముందుకు సాగిస్తున్నందుకు సాహిత్య బృందానికి హృదయపూర్వక ధన్యవాదాలు. ప్రపంచవ్యాప్తంగా మన కమ్యూనిటీ యొక్క కవితా నైపుణ్యాలను తీసుకురావడం ద్వారా ఈ ప్లాట్‌ఫాం నాకు అపారమైన సంతృప్తిని ఇచ్చింది. చాలా చురుకుగా పాల్గొనేవారు టీచింగ్ కమ్యూనిటీకి చెందినవారు మరియు వారి స్పందన నిజంగా అద్భుతంగా ఉంది. సంధానకర్తగా దర్శకత్వం వహించిన డాక్టర్ శ్రీ డబ్బీరు గోవిందరావు గారు ప్రోత్సాహం, శ్రీ కరకవలస గౌరీ ప్రసాద రావు గారి "చిత్ర కవిత" ఈ బృందానికి అదనపు ఆకర్షణ. సూర్యుడు అప్పుడప్పుడూ మేఘాల వెనుక దాక్కోవచ్చు, కానీ గౌరవనీయులు ప్రముఖ సాహిత్యవేత్త శ్రీ శేఖరమంత్రి ప్రభాకర్ రావు ప్రతిరోజూ తన రచనల ద్వారా ప్రకాశిస్తారు. శ్రీ కుప్పిలి భీమేశ్వరరావు గారు, శ్రీ సదాశివుని లక్ష్మణ్ రావు గారు, శ్రీ బలివాడ హరిబాబు, ఈనాడు రిపోర్టర్ శ్రీ జగదీష్



**బలివాడ సత్యారావు**

| | |
|---|---|
| తండ్రి: | దివంగత బలివాడ కూర్మనాయకులు (రిటైర్డ్ టీచర్) |
| తల్లి: | బలివాడ (కల్లేపల్లి) కమలాబాయి (గృహిణి) |
| భార్య: | బలివాడ ఇందిర |
| మామగారు: | దివంగత నర్సీపురం సత్యనారాయణ (ఎంఈవో) |
| అత్తగారు: | దివంగత మేనకమ్మ |
| స్వస్థలము: | ఆమదాలవలస |

గారు, సాక్షి రిపోర్టర్ శ్రీమతి. శిరీష గారు, జనదీపిక శ్రీ మూర్తి గారు ఇంకా కొద్దిమంది వారివలన " కలం స్నేహితులు " ప్రకాశిస్తుంది. మన లేఖ ద్వారా వారిద్దరికి నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. నేనేమిటి నాకింత విలువేంటి, నాకు ఒక పాట గుర్తుకువస్తూ ఇదంతా " కలం స్నేహితులు లు" ద్వారా సాధ్యమైనదని మరియు ఇవన్నీ నా ఇష్టదైవం శ్రీ భగవాన్ వెంకటేశ్వర స్వామి పాదాలకు సమర్పిస్తున్నాను.

***లేఖపై మీ అభిప్రాయం ఏమిటి?***

లేఖ వారు చదవాలనుకునే మేరకు పాఠకులకు అందిస్తుంది, అన్ని వర్గాల ప్రముఖులను పరిచయం చేస్తుంది, ఇది ఏ ఒక్క ప్రాంతానికో పరిమితం కాకుండా అన్ని దిశల్లో పిల్లలు మరియు పెద్దల ప్రతిభను వ్యాప్తి చేసే పత్రిక. లేఖ సరస్వతి కొడుకుల బాణం. ప్రతి నెలా లేఖ కోసం అభిరుచి మరియు సంతోషంతో ఎదురుచూస్తూ, సేవలో ఆధిపత్యాన్ని శాసిస్తున్న శిష్టకరణాలును ఆప్యాయంగా ఏకం చేస్తున్నారు. ఈ ఖ్యాతి మన శిష్టకరణంలోని సభ్యులందరికీ వర్తిస్తుంది. జ్ఞానం అంతం కాదు, ప్రారంభం మాత్రమే.

*సత్యారావు గారి భవిష్యత్తు ప్రయత్నాలన్నీ విజయవంతం కావాలని లేఖ కోరుకుంటుంది*

# బహిరంగ వేదిక

## గణేష్ పూజ మరియు దాని సాంస్కృతిక ప్రాముఖ్యత

వినాయక చతుర్థి (వినాయక చతుర్థి), లేదా వినాయక చవితి అని కూడా పిలువబడే గణేష్ చతుర్థి, తన తల్లి పార్వతి/గౌరీ దేవతతో కైలాస పర్వతం నుండి గణేష్ భూమిపైకి రావడాన్ని జరుపుకునే హిందూ పండుగ. 1893 లో పూణేలో లోకమాన్య తిలక్ గా ప్రసిద్ధి చెందిన శ్రీ బాల గంగాధర తిలక్ ద్వారా గృహాలలో గణేష్ మట్టి విగ్రహాలను ప్రతిష్ఠాత్మకంగా స్థాపించడంతో ఈ పండుగను గుర్తించారు.

గణేష్ చతుర్థి, 'గణేష్ పూజ' లేదా 'వినాయక్ చతుర్థి' అని పిలువబడే ఒక హిందూ పండుగ, ఇది వేద మాసమైన భాద్రపద మాసంలో(ఆగస్టు మధ్యలో -సెప్టెంబర్) లో వస్తుంది. ఇది గణపతి లేదా గణేశుడితో ముడిపడి ఉంది- 108 పేర్లు కలిగిన అత్యంత ప్రియమైన దేవుడు. అతను అదృష్టం, జ్ఞానం, జ్ఞానం, శ్రేయస్సు మరియు సంపదను ప్రసాదించే వ్యక్తిగా పరిగణించబడ్డాడు. గణపతి జీని 'విఘ్నహర్త' అని కూడా పిలుస్తారు, ఎందుకంటే అతను తన భక్తుల సమస్యలన్నింటినీ తీసివేస్తాడు.

వినాయకుడు కైలాస పర్వతంపై తన నివాసాన్ని విడిచిపెట్టి భక్తుల ఇళ్లను సందర్శించి, వారికి ఏడాది పొడవునా అదృష్టం మరియు ఆనందాన్ని అనుగ్రహించే సందర్భాన్ని గణేష్ పూజ సూచిస్తుంది. ఈ పండుగ భారతదేశంలోని మహారాష్ట్ర, ఒడిషా, గుజరాత్, గోవా, కేరళ, తమిళనాడు మరియు దేశానికి వెలుపల చాలా రాష్ట్రాలలో అత్యంత భక్తి మరియు మతపరమైన ఉత్సాహంతో జరుపుకుంటారు.

గణపతి ఉత్సవ చరిత్ర వినాయకుని జననంతో ముడిపడి ఉంది. హిందూ పురాణాల ప్రకారం, పార్వతి దేవత తన గంధపు ముద్దను ఉపయోగించింది మరియు శివుడు లేనప్పుడు వినాయకుడిని సృష్టించింది. దీని తరువాత, ఆమె తన స్నానమాచరించినపుడు కాపాడే పనిని అతనికి అప్పగించింది. శివుడు ఇంటికి తిరిగి వచ్చాక, పూర్వం శివుడు ఇంట్లోకి రావడానికి అనుమతించనపుడు గణేశుడు మరియు శివుడు గొడవపడ్డారు. కోపంతో, శివుడు వినాయకుని తలను వేరు చేశాడు. ఇది చూసి పార్వతి విసుగు చెంది, తనను తిరిగి బ్రతికించమని శివుడిని వేడుకుంది. పరమశివుడు తన అనుచరులను ఉత్తరం వైపు తలపెట్టి నిద్రపోతున్న పిల్లల కోసం వెతకమని ఆదేశించాడు. కానీ వారు ఏనుగు తలని మాత్రమే కనుగొనగలిగారు. అందువల్ల, పిల్ల ఏనుగు తల వినాయకుని శరీరానికి జోడించబడింది మరియు అతను 'గజానన్' లేదా 'ఏనుగు దేవుడు' అయ్యాడు.

ఈ పండుగను వినాయకుని విగ్రహాన్ని 10 రోజులు ఇంట్లో ఉంచడం ద్వారా జరుపుకుంటారు, ఆ సమయంలో ఆయనను ప్రేమతో, భక్తితో పూజించేవారు. ఈ వేడుకలు 10 వ రోజు లేదా 'విసర్జన్' లో ముగుస్తాయి, వినాయకుడు తన తల్లిదండ్రుల వద్దకు తిరిగి వచ్చాడు- శివుడు మరియు కైలాస పర్వతంపై పార్వతి దేవి.

ప్రతి వారం, వారం ముందుగానే గణేష్ పూజ సన్నాహాలు. వివిధ ఆకారాలు, పరిమాణాలు మరియు భంగిమలతో అందమైన విగ్రహాలు మరియు చేతివృత్తులవారు తయారు చేస్తారు. ఈ విగ్రహాలను గృహాలు మరియు ప్రాంతాలలో అలంకరించబడిన మండపాల్లో ఏర్పాటు చేస్తారు. 'ప్రాణప్రతిష్ఠ' అనే ప్రత్యేక పూజా విధానం తర్వాత ఈ విగ్రహాన్ని ప్రతిష్ఠించారు, ఈ సమయంలో పూజారులు గణపతి దేవుడి రాకను సూచిస్తూ ప్రత్యేక మంత్రాలను పఠిస్తారు. తరువాతి 10 రోజుల్లో, వినాయకుడిని 16 రకాలుగా 'షోడశోపచార' అని పిలుస్తారు. ఈ కాలంలో అతనికి ఇష్టమైన స్వీట్లు- లడ్డూ మరియు మోడక్స్ సమర్పణలు



కూడా చేయబడతాయి.


11 వ రోజు, వినాయకుడికి వీడ్కోలు పలికిన తర్వాత 'ఉత్తరపూజ' అనే ఆచారాన్ని గౌరవపూర్వకంగా పాటిస్తారు. భక్తులు ఉత్సవాల ముగింపు సందర్భంగా "గణపతి మహారాజా కు జై" స్తోత్రాల మధ్య 'గణపతి నిమజ్జనం' సమయంలో విగ్రహాలను నీటిలో నిమజ్జనం చేస్తారు.

పవిత్రమైన మతపరమైన పండుగ మాత్రమే కాకుండా, గణేష్ చతుర్థికి లోతైన సాంస్కృతిక ప్రాముఖ్యత కూడా ఉంది. వినాయకుని పుట్టుక మరియు అతనితో సంబంధం ఉన్న వివిధ పురాణాల యొక్క నటనను చిత్రీకరించే పాటలు, నృత్యాలు మరియు నాటకాలు ప్రదర్శించడం వంటి వివిధ రంగుల కార్యకలాపాల సమయం ఇది. కుటుంబాలు, ప్రాంతాలు మరియు సంఘాలు ఈ పండుగను వైభవంగా, వైభవంగా మరియు ఆర్భాటంగా జరుపుకుంటారు.

అదనంగా, గణేష్ చతుర్థి కొత్త వ్యాపారాలు ప్రారంభించడానికి మరియు కొత్త కార్యకలాపాలను చేపట్టడానికి ఒక మంచి సందర్భంగా పరిగణించబడుతుంది. వినాయకుని పేరు మాత్రమే అదృష్టాన్ని ప్రసాదిస్తుందని మరియు కొత్త షాపుల ప్రారంభోత్సవం, వ్యాపారాలు ఈ రోజున చేపడతారు.

## పక్షితనాన్ని కలగంటూ...

రచయిత శ్రీ పక్కి రవీంద్రనాథ్ గారి పుస్తకం "పక్షితనాన్ని కలగంటూ" సమీక్షించిన ప్రముఖ కవి శ్రీ బెహరా ఉమామహేశ్వరరావు గారు చక్కగా విశ్లేషించారు. మనం వేరేగా పుస్తకం తీసుకోకపోయినా, అన్ని అంశాలు అందులో, ఉండే భావాలు మనకు పూర్తిగా అర్థం అయ్యాయి. ఇద్దరు కవులకు లేఖ శుభాకాంక్షలు.


ఈ వారం ప్రతిధ్వనించే పుస్తకం


సమీక్ష

బెహరా ఉమామహేశ్వరరావు

పక్షితనాన్ని కలగంటూ

## మన తొలి తెలుగు ఇంజనీర్

ఇంజనీర్స్ డే (ప్రతీ యేటా సెప్టెంబరు 15 ) నాడు కీ.శే మోక్షగుండం విశ్వేశ్వరయ్య గారితో పాటు మన తెలుగువారందరూ తప్పక స్మరించుకోవలసిన మన తొలి తెలుగు ఇంజనీర్ కీ.శే. వీణెం వీరన్న గారు. వీరికి మా నృత్యంజలి.




## విలువైన పాతజ్ఞాపకాలు


శిల్పారామంలో 15-9-2017 న జరిగిన శిష్టకరణవిస్తృత మహాసభ లో జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా హైదరాబాదునుంచి విచ్చేసిన ప్రస్తుత గౌరవ తెలంగాణా బిసి కమిషన్ ఛైర్మన్ శ్రీ వకుళాభరణం కృష్ణమోహన్ గారు మరియు వారి సతీమణి గార్లకు వివిధ రాష్ట్రాలనుంచి విచ్చేసి ఒకే కుటుంబంగా కలిసిపోయిన మన శిష్టకరణ నాయకులందరి సమక్షంలో ఘనంగా సన్మానించారు.. వారికి మా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాము.



# ఆలంబన క్షేత్రం

## శిష్టకరణం హెల్పింగ్ హాండ్స్, ఈవెంట్ - 6

విశాఖ జిల్లా తగరపువలస వాస్తవ్యులు పక్కి త్రినాధరావు ప్రైవేట్ టీచర్ నెల జీతం 6000 /- (Ph 7893770270), కరోనా మహమ్మారి కి మరియు ఇటీవల అనారోగ్యం కారణంగా ఆర్థికంగా అప్పులతో ఇబ్బందుల్లో పడ్డారు. విధి రాత అనుకూలించక వారి భార్య పక్కి హేమ గారు స్వర్గస్త్యులయినారు. వీరికి ఇద్దరు పిల్లలు ఒక కుమారుడు పేరు పక్కి ఆశీష్ (ప్రస్తుతం డైట్ స్టూడెంట్) & ఒక కుమార్తె పక్కి మహాలక్ష్మి (పదవ తరగతి). ప్రస్తుత్తం స్కూల్స్ తెరవడంతో ఫ్యామిలీ మెయింటన్స్ విషయములో అనగా అద్దె ఇల్లు 3500/- & ఇంటి నిర్వహణ కు కొంత నెట్టుకొస్తున్నారు. వారి కుమారుడు పక్కి ఆశీష్ (Ph. 6263465800) విజయనగరం డైట్ గవర్నమెంట్ కాలేజీ లో సీట్ వచ్చింది. అక్కడ గవర్నమెంట్ హాస్టల్ లేకపోవడంతో వేణు గోపాలపురంలో ప్రైవేట్ హాస్టల్ లో ఉంటున్నాడు. హాస్టల్ ఫీజు నెలకు 1700/-. గవర్నమెంట్ కాలేజీ లో ఫీజు రీయంబర్సుమెంట్ వస్తుంది. తను డైట్ పూర్తి చేసేంతవరకు హాస్టల్ ఖర్చు కు మరియు వారి ఆర్థిక పరిస్థితులకు .మనమంతా మనకు తోచిన సహాయం చేసినట్లయితే వారి కుమారుడు విద్యకు సహాయం చేసే వాళ్ళము ఆవుతాము మరియు ఒక కుటుంబానికి చేయూత నిచ్చేవాళ్ళము అవుతాము. ఎవరయినా సహాయం అందించినట్లయితే పక్కి ఉమా మహేశ్వరరావు ఫోన్ పే or గూగుల్ పే 9392234863 కు చెయ్యవలసిందిగా కోరుతున్నాము. ఆర్థిక సహాయం అందించే తేదీ ని త్వరలో




తెలుపుతారు.

ఆ తరువాత కూడా ఎవరైనా సహాయం అందజేయలని అనుకుంటే పైన వారి మొబైల్ నంబర్స్ కి చేయగలరు.

*- జె వి చంద్రబాబు*

## ఉచితంగా మట్టి విగ్రహాలు

9-9-2021 న మన విజయనగరం జిల్లా శిష్టకరణసంఘం వారి సామాజికసేవా కార్యక్రమాల్లో భాగంగా విజయనగరం పట్టణం మునిసిపల్ కాంప్లెక్స్ ఆవరణలో వినాయక పూజ నిమిత్తం ప్రజలకు ఉచితంగా వినాయకుని మట్టి విగ్రహాలు పంపిణీచేశారు. ప్రతీ ఏడాది చేసినట్టే ఈ ఏడాదికూడా 300 మందికి ఈ విగ్రహాలు పంపిణీచేయడం జరిగిందని, పర్యావరణ రక్షణకు, జలకాలుష్య నివారణకు ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని, భక్తులందరూ కోవిడ్ నిబంధనలు పాటిస్తూ ఈ పండగ జరుపుకోవాలని కోరుతున్నట్టు విజయనగరం జిల్లా శిష్టకరణ సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ యమ్ పీ గౌరీశ్వరరావు గారు తెలిపారు. వీరికి, జిల్లాసంఘం సభ్యులకు అభినందనలు తెలుపుదాం. ఇలాంటి మరిన్ని కార్యక్రమాలు చేపట్టి ప్రజలలో మంచిపేరు పొందాలని కోరుకుంటున్నాము.




## శిష్టకరణ విద్యార్థులకు స్కాలర్షిప్ సహాయం







- శిష్టకరణం విద్యార్థుల సమగ్రత, సంకల్పం మరియు నైతిక ధైర్యంతో కూడిన ఉద్దేశ్య, ఉద్వేగభరిత జీవిత గమనానికి స్ఫూర్తినివ్వడానికి ఉద్దేశించబడింది.
- ప్రతి విద్యా సంవత్సరం చివరిలో నేరుగా విద్యార్థులకు ఒక సారి అందజేయబడతాయి.
- విద్యా సంవత్సరం చివరిలో ఎంపిక ప్రక్రియ జరుగుతుంది.
- ఇది శిష్టకరణం విద్యార్థులకే (ఇంటర్ మరియు పదవ తరగతి)
- బోర్డు పరీక్షలు మరియు ఇతర పోటీ పరీక్షలలో విద్యార్థులు ప్రదర్శనల ఆధారంగా ఇవ్వబడతాయి.

సంప్రదించండి :
Ge.kravi@gmail.com
లేదా 9652233372.

**దయచేసి దీని గురుంచి అందరకి చెప్పి, యోగ్యమైన శిష్టకరణం విద్యార్థులను గుర్తించుదాం.**

## 100 రోజులు ఉచితముగా, కొరియర్ ద్వారా మందులు

SOLEN PHARMACEUTICALS
Enriching lives......

1. Solcal - Calcium Citrate 1000 mg+Vitamin D3.200 IU+Mg+Zinc.
2. Solfer - XT - Ferrous Ascorbate 100mg+Folic acid 1.5mg(Iron).
3. S-Fenac -Acelofenac 100 mg+Paracetamol 350 mg.

- పైన పేర్కొన్నవి WHO-GMP సర్టిఫైడ్ మందులు.
- మీ డాక్టర్ ని సంప్రదించి, వారి ఆమోదాన్ని తీసుకోండి.
- ఈ ఆఫర్ శిష్టకరణ కుటుంబాలకు.
- మీ వివరాలు గోప్యం గా ఉంచ బడతాయి .

సంప్రదించండి : 8074800939

# ఆలంబన క్షేత్రం

## జాతీయ నేత్రదాన అవగాహన పక్షోత్సవాలు

నేత్రదాన పక్షోత్సవాల ను ప్రతివటా ఆగస్టు 25 వ తారీకు నుండి సెప్టెంబరు 8వ తారీకు వరకు ప్రజలకు అవగాహనకు మరియు చైతన్యవంతులను చేయడానికి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా డి దిపి ఎం పి అసోసియేషన్ ఆఫ్ ఇండియా విశాఖ కన్వీనర్ - ప్రజా వైద్యులు - డాక్టరు కుప్పిలి సురేష్ బాబు నిర్వహించిన అవగాహన శిబిరంలో ఆయన మాట్లాడుతూ కారు చీకట్లు కమ్ముకుంటున్న అంధకారములో ఉన్నజీవితాల్లో తిరిగి వెలుగులు నింపుతూ మరణించిన కూడా తిరిగి ప్రపంచాన్ని చూడగలిగే అతి మహత్తర అవకాశము. ఒక వ్యక్తి మరణించిన తర్వాత కూడా అతని రెండు కళ్ళను మరో ఇద్దరికీ అంధులకు చూపును ప్రసాదించగలడు కనుక నేత్రదానం మహా దానము పునర్జన్మ వంటిది. మనిషి చనిపోయిన తరువాత కంటిలో అవసరమైన భాగాలైన కార్నియా, అవసరమైన వారికి అమర్చే విధానాన్నినేత్ర దానం అంటారు. ఈ కార్నియా లక్షల్లో అవసరం ఉంటే ఈ వేలల్లో మాత్రమే దొరుకుతుంది "సర్వేంద్రియానం నయనం ప్రధానం" ప్రతి ఐదు నిమిషాలకు ఒకరు అంధత్వం బారిన పడుతున్నారు. అంధత్వ నకు ముఖ్య కారణములు వటాస్ట్, గ్రకోమా, కొన్ని ఇతర కంటి వ్యాధులు, విటమిన్ ఏ లోపించడం. పొలాల్లో పన్ చేసే వాళ్లకు పుల్లలు రాళ్లు కంట్లో తగలడం వలన, కర్మాగారంలో పని చేసిన వారికి రసాయనములు కంట్లో పడుటవలన కొన్ని కంటి ఇన్ఫెక్షన్స్ వలన అంధత్వం నకు గురి అవుతున్నారు.

అయితే ఎయిడ్స్ బ్లడ్ క్యాన్సర్, పచ్చ కామెర్లు, సెప్టి సీమియా, వైరల్ వ్యాధులు, ఉన్న వారు తప్ప, మిగిలిన అన్ని వయసుల వారు చిన్న పెద్ద తో కలిపి అందరూ కంటి దానం చేయవచ్చును. అయితే మన ఇండియా లో 1919 ఫోను చేస్తే దగ్గరున్న ఐ బ్యాంకు వాళ్లు వచ్చి వీలైనంత త్వరగా సేకరిస్తారు ఈ నేత్రదానం లో నల్ల గుడ్డు మాత్రమే సేకరిస్తారు ఒకవేళ దేనిలో కణాలు సరిగా లేకపోతే పరిశోధనకు ఉపయోగిస్తారు. అయితే అపోహలు అనుమానాలు వలన ఈ నేత్ర దానము అనుకున్నంత స్థాయిలో జరుగుట లేదు. కనుక మన అందరము కలిసి కంటి దానం చేసి చూపు లేని వారికీ చూపు ను ప్రసాదించుదాము.


జాతీయ నేత్రదాన పక్షోత్సవాలు అవగాహన : డాక్టరు కుప్పిలి సురేష్ బాబు

(ఆనందపురం - డి.డి.న్యూస్)

నేత్రదాన పక్షోత్సవాల ను ప్రతిఏటా ఆగస్టు 25 వ తారీకు నుండి సెప్టెంబరు 8 వ తారీకు వరకు ప్రజలకు అవగాహనకు మరియు చైతన్యవంతులను చేయడానికి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు . ఈ సందర్భంగా డి ది పి ఎం పి అసోసియేషన్ ఆఫ్ ఇండియా విశాఖ కన్వీనర్ - ప్రజా వైద్యులు - డాక్టరు కుప్పిలి సురేష్ బాబు నిర్వహించిన అవగాహన శిబిరంలో ఆయన మాట్లాడుతూ కారు చీకట్లు కమ్ముకుంటున్న అంధకారములో ఉన్న జీవితాల్లో తిరిగి వెలుగులు నింపుతూ మరణించిన కూడా తిరిగి ప్రపంచాన్ని చూడగలిగే అతి మహత్తర అవకాశము. ఒక వ్యక్తి మరణించిన తర్వాత కూడా అతని రెండు కళ్ళను మరో ఇద్దరికీ అంధులకు చూపును ప్రసాదించగలడు కనుక నేత్రదానం మహా దానము ,పునర్జన్మ వంటిది. మనిషి చనిపోయిన తరువాత కంటిలో అవసరమైన భాగాలైన కార్నియా , అవసరమైన వారికి అమర్చే విధానాన్ని నేత్ర దానం అంటారు. ఈ కార్నియా లక్షల్లో అవసరం ఉంటే ఈ వేలల్లో మాత్రమే దొరుకుతుంది "సర్వేంద్రియానం నయనం ప్రధానం "ప్రతి ఐదు నిమిషాలకు ఒకరు అంధత్వం బారిన పడుతున్నారు అంధత్వ నకు ముఖ్య కారణములు కేటరాక్ట్ ,గ్లకోమా, కొన్ని ఇతర కంటి వ్యాధులు విటమిన్ ఏ లోపించడం వలన, పొలాల్లో పని చేసే వాళ్లకు పుల్లలు రాళ్ల కంట్లో తగలడం వలన, కర్మాగారంలో పని చేసిన వారికి రసాయనములు కంట్లో పడుటవలన కొన్ని కంటి ఇన్ఫెక్షన్స్ వలన అంధత్వం నకు గురి అవుతున్నారు... అయితే ఎయిడ్స్ ,బ్లడ్ క్యాన్సర్ ,పచ్చ కామెర్లు సెప్టి సీమియా,వైరల్ వ్యాధులు, ఉన్న వారు తప్ప , మిగిలిన అన్ని వయసుల వారు చిన్న, పెద్ద తో కలిపి అందరూ కంటి దానం చేయవచ్చును. అయితే మన ఇండియా లో 19 19 ఫోను చేస్తే దగ్గరున్న ఐ బ్యాంకు వాళ్లు వచ్చి వీలైనంత త్వరగా సేకరిస్తారు ఈ నేత్రదానం లో నల్ల గుడ్డు మాత్రమే సేకరిస్తారు ఒకవేళ దేనిలో కణాలు సరిగా లేకపోతే పరిశోధనకు ఉపయోగిస్తారు. అయితే అపోహలు అనుమానాలు వలన ఈ నేత్ర దానము అనుకున్నంత స్థాయిలో జరుగుట లేదు. కనుక మన అందరము కలిసి కంటి దానం చేసి చూపు లేని వారికి చూపు ను ప్రసాదించుదాము.

## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సేవలు

శ్రీ పోలుమహంతి జగన్మోహనరావు గారు, ఛైర్మన్, రెడ్ క్రాస్ సొసైటీ, శ్రీకాకుళం గారి ఆధ్వర్యంలో రెగ్యులర్ గా జరిగే సేవా కార్యక్రమాల వార్తలు

శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ మరియు ప్రెసిడెంట్, రెడ్ క్రాస్ శ్రీ శ్రీకేశ్ బి. లాఠకర్, ఐ.ఎ.ఎస్., వారి సూచనల ప్రకారం ఈ దిగువ కార్యక్రమాలు చేపట్టడం జరిగినది:

1) గార మండలం, కొర్లం గ్రామములోని నర్సరీ నుండి 800 మొక్కలును తీసుకొని శ్రీకాకుళం పట్టణ పరిధిలోగల అమరకోమలి హై స్కూల్, బలగా మెట్టు దరి మరియు పాలకొండ రోడ్డు నందు స్టాల్ వేసి సాధారణ ప్రజలకు, ప్రధానోపాధ్యాయులు, భోధనా సిబ్బంది, జె.ఆర్.సి విద్యార్థిని, విద్యార్థులచే, మొక్కలు నాటించి ఆయా ప్రజలకు నేరేడు, పనస, కాము, వెలగ, జామ, వేప, మునగ మొదలగు మొక్కలను పంపిణి చేయడమైనది.

2) రెడ్ క్రాస్, శ్రీకాకుళం జిల్లా శాఖ వారు సి. వి. నాగ జ్యోతి వెల్ఫేర్ అండ్ సర్వీస్ సొసైటీ వారి సౌజన్యంతో శ్రీకాకుళం పట్టణం మరియు పరిసర ప్రాంతాల నందు యాచకులకు, పేద ప్రజలకు 100 భోజన ప్యాకెట్లును పంచడం జరిగినది.

3) కరోనా మహమ్మారి మూడవ వేవ్ వస్తుందన్న నేపద్యంలో బలగ మెట్టు , ఆదివారం పేట, కాంప్లెక్స్ దరి, డే & నైట్ జంక్షన్ నందు వివిధ కూడలలో కోవిడ్ పై అవగాహనా కార్యక్రమాలలో భాగముగా బయటికి వచ్చినపుడు తప్పని సరిగా మాస్కులు ధరించాలని, సామాజిక దూరం పాటించాలని, శానిటైజర్ వాడుకోవడం, అనునిత్యం చేతుల శుభ్రపరచుకోవడం వలన కరోనా నుండి రక్షణ పొందగలమని, అర్హులందరూ సమీప ఆరోగ్య కేంద్రంలో వ్యాక్సిన్ వేయించుకోవాలని కోరడమైనది,







# సౌభ్రాతృత్వ పుట —తెలంగాణ

## డాక్టర్ వకుళాభరణం గారికి సన్మానం

తెలంగాణా రాష్ట్ర బి సి కమీషన్ ఛైర్మన్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన గౌరవ శ్రీ డాక్టర్ వకుళాభరణం కృష్ణ మోహన్ గారికి, తెలంగాణ హోం శాఖ మంత్రివర్యులు శ్రీ మహమూద్ ఆలీ గారు, శిష్ట కరణం సంక్షేమ సంఘం అధ్యక్షులు శ్రీ కృష్ణా రావు గారు సన్మానించడం జరిగింది.



## శ్రీ డి.వి.కృష్ణారావుగారికి ప్రత్యేక ఆహ్వానం

మాజీ పార్లమెంటు సభ్యులు శ్రీ ఆర్ కె సిన్హా గారి 71 వ జన్మదినవేడుకలు సందర్భంగా అఖిలభారత సమాజ మహాసభ ఉత్తరాఖండ్ లోని డెహ్రాడూన్ లో నిర్వహిస్తున్న సభకు మాజీకేంద్రమంత్రి మరియు అధ్యక్షులు శ్రీ సుబోధ్ కాంత్ సహాయ్ స్వయముగా పంపిన ఆహ్వానం మేరకు 21-9-2021 నుంచి 23-9-2021 మూడురోజులు ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి ప్రత్యేక ఆహ్వానితులుగా మన శిష్టకరణ నాయకులు, జాతీయ శిష్టకరణ ఓబిసి సాధనసమితి కన్వీనరు అయిన శ్రీ డి వి కృష్ణారావు గారుని ఆహ్వానించిన సర్క్యులర్.


Shri R.K. Sinha, Former Member of Parliament
71st Birthday Celebration Programme
President: Shri Subodh Kant Sahai
Former Union Minister

Vice President

Respected Shri Krishna Rao ji

More often than not, because of innumerable compulsions, many of us in public life are not able to spare time to think about ourselves, and we miss out even the simple pleasures of life such as celebrating life events with our family and friends. An illustrious public leader and the former Rajya Sabha Member of Parliament, and a friend since my young age, Shri Ravindra Kishore is no exception ...

Regards

## శ్రీ వకుళాభరణం గారితో సమావేశం

తెలంగాణ రాష్ట్ర బి. సి. కమిషన్ ఛైర్మన్, గౌ. డా. వకుళాభరణం కృష్ణమోహన్ గారిని మన అధ్యక్షులు శ్రీ డి.వి. కృష్ణారావు ఆధ్వర్యంలో బి. సి. కమిషన్ కార్యాలయంలో కలవడం జరిగింది. మన ఓ. బి. సి గురించి కులంకుషంగా చర్చించిన తరువాత కృష్ణమోహన్ గారు మాట్లాడుతు, రాష్ట్ర ప్రభుత్వం నుండి ఇదివరకు కేంద్రప్రభుత్వం కు సిఫారసుచేసిన కులాలకు, ఈ కొత్త జీవో వర్తించదు. ఈ ప్రభుత్వం సిఫార్సు చేసిన 17 కులాలకు ఓ. బి.సిలో చేర్చే ప్రక్రియ కూడ ఒక కొలిక్కి వచ్చినట్లు కేంద్రం నుండి మాకు సమాచారం వుంది, అని చెప్పడం జరిగింది. కొత్తగా వచ్చిన జి ఓ ప్రకారం కొత్తగా ఓబీసీ లో చేర్చే కులాలను రాష్ట్ర ప్రభుత్వం సెలెక్ట్ చేసి కేంద్రానికి పంపిస్తుంది అని చేప్పారు ఈ కార్యక్రమంలో తెలంగాణ శిష్టకరణం సంక్షేమ సంఘం అధ్యక్షులు సర్వశ్రీ డబ్బీరు వెంకట కృష్ణారావు గారు. ప్రధాన కార్యదర్శి బర్లి విజయకుమార్ గారు. కోశాధికారి, ఉరిటి పార్వతీశ్వరరావు గారు. కార్యదర్శి, పొలాకి తిరుపతిరావు గారు పాల్గొనడం జరిగినది.



## అక్షరాస్యత రోజున ఉచిత స్టేషనరీ సరఫరా

తెలుగు వెలుగు సాహిత్య వేదిక అధ్యక్షుడు పి ఆర్ ఎస్ ఎస్ ఎన్ మూర్తి ఆధ్వర్యంలో అక్షరాస్యత దినోత్సవం సందర్భంగా బొబ్బిలి పట్టణంలోని స్థానిక ఇందిరమ్మ కాలనీలో ఉన్న పిల్లలకు అక్షర దినోత్సవం సందర్భంగా పుస్తకాలు, పెన్సిళ్ళు, పెన్నులు పంపిణీ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఆకులు దామోదరం, ప్రముఖ కవి రచయిత వీసాల చిన గౌరినాయుడు హరికృష్ణ పాల్గొన్నారు. కార్యక్రమంలో మాట్లాడుతూ మూర్తి పిల్లలు అందరూ అక్షరాలను రాయగలగాలి అక్షరాలని వినగలగాలి అక్షరాలతో మాట్లాడగలగాలి వ్యక్తి జీవితంతోనూ మొత్తం సమాజంలోనూ విద్య అనేది విలువైన సాధనము అని అన్నారు. ఒక అబ్బాయికి విద్య నేర్పితే ఒక వ్యక్తికి విద్య నేర్పడం. ఒక అమ్మాయికి విద్య నేర్పితే మొత్తం కుటుంబానికి విద్యనేర్పిన ట్టు అవుతుందని అన్నారు



# సౌభ్రాతృత్వ పుట —ఆంధ్ర ప్రదేశ్

## శిష్టకరణాలను ఓబీసీ జాబితాలో చెర్చాలి

విజయనగరం లో కన్వెన్షన్ హాల్ లో బీ.సీ సంఘాల అద్వర్యం లో జరిగే సభకు ముఖ్య అతిధి గా హజరైన గౌరవ జాతియ బీ.సీ కమీషన్ సభలు తల్లోజీ ఆచారి గారికీ ఆర్ధికంగా సామాజికంగా వెనకబడ్డ శిష్టకరణాలను కులస్తులను ఓబీసీ జాబితాలో చెర్చాలని రాష్ట్ర శిష్ట కరణ సంఘం అధ్యక్షులు శ్రీ పోలుమహంతి ఉమామహేశ్వరరావు, జిల్లా శిష్ట కరణ సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం పి.గౌరీశ్వ రరావుమాట్లాడి విన‌తిపత్రం అందచేసి, ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌సి మాధవ్, జిల్లా బిజెపి అధ్యక్షురాలు రెడ్డి పావని, శిష్ట కరణ సంఘం నాయకులు సర్వశ్రీ సిహెచ్ త్రినాథ ప్రసాద్, వండ్రంగి వెంకటేష్, పెదపెంకి శ్రీరామ్, త్యాడ ప్రసాద్, రేగ సురేష్ పాల్గొన్నారు.



## కాయిర్ మేళా ప్రారంభించిన సన్ మూర్తి

కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ కాయర్ బోర్డు ఆధ్వర్యంలో సెప్టెంబర్ నెల 24 వరకు సిరిపురంలోని వుడా భవనంలో గల కాయర్ బోర్డ్ కార్యాలయంలో అయిదు రోజుల కోయర్ మేళ జరిగింది. 75 ఏళ్ల స్వాతంత్ర వేడుకలు పుర స్కరించుకొని కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన సూచనల మేరకు రాయితీ తో కూడిన కోయర్ ఉత్పత్తుల ప్రదర్శన అమ్మకాలు జరుగుతాయి. ఈ మేరకు ఈ ప్రదర్శనను కాయర్ బోర్డ్ మేనేజర్ ఎస్. వెంకట్రామన్ తో కలిసి ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్ర ఆర్టిస్ట్ డైరెక్టర్ సన్ మూర్తి ఎగ్జిబిషన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా కాయర్ ఉత్పత్తులు విదేశాలకు ఎగుమతి అవుతున్నట్లు పేర్కొన్నారు. ఆంధ్రాలో కొబ్బరి పీచుతో తయారు చేసిన ఉత్పత్తులు గణనీయంగా పెంచడానికి కేంద్ర ప్రభుత్వం మూడున్నర లక్షల రూపాయల వరకు రాయితీ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. 10 లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టిన వారికి గ్రామీణ ప్రాంతాల్లో మూడున్నర లక్షలు, పట్టణ ప్రాంతాల్లో రెండున్నర లక్షలు రాయితీ ఇస్తున్నట్లు తెలిపారు. ఇటువంటి ప్రదర్శనలు ద్వారా గ్రామీణ పరిశ్రమలకు అత్యంత ప్రోత్సాహం కేంద్ర ప్రభుత్వం అందిస్తుందని సన్ మూర్తి పేర్కొన్నారు. విశాఖ వాసులంతా ఈ సదవకాశాన్ని వినియోగించుకుని కొబ్బరి పీచుతో తయారు చేసిన ఉత్పత్తులకు తగిన గిట్టుబాటు ధర కల్పించాలని పేర్కొన్నారు. ఇందులో హస్తకళ వస్తువులు, సేంద్రియ ఎరువు కోకోపీట్, డోర్ మ్యాట్లు, కార్పెట్లు, గార్డెన్ మెటీరియల్స్ తదితర ఉత్పత్తులను ప్రదర్శనలో డిస్కౌంట్ రేట్లకు అమ్మకాలు సాగిస్తున్నట్లు పేర్కొన్నారు. దాదాపు మూడు లక్షల చేతివృత్తుల చిన్న మధ్యతరహా పరిశ్రమలు దేశవ్యాప్తంగా ఉన్నట్లు వెంకట్రామన్ వెల్లడించారు. ఈ ప్రారంభోత్సవంలో టెలి ఫిలిం డైరెక్టర్ ఆర్ మణిభూషణ్, సిబ్బంది విజయ్ కుమార్, లేపాక్షి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## విజయ సాయిరెడ్డి గారిని కలిసిన శ్రీ బెహరా భాస్కరరావుగారు

జీవీఎంసీ కో ఆప్షన్ సభ్యునిగా 1-9-2021 నాడు బాధ్యతలు స్వీకరించిన శ్రీ బెహరా భాస్కర రావుగారు మర్యాద పూర్వకంగా వైయస్సార్సీపీ పార్టీ నాయకులు, గౌరవనీయ రాజ్యసభ యం పీ శ్రీ విజయ సాయి రెడ్డి గారిని కలిసి వారిని పుష్పగుచ్చం అందజేసి దుశ్శాలువాతో సత్కరించారు. శ్రీ విజయ సాయి రెడ్డి గారు ఈ సందర్భంగా ప్రజానమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అలాగే కౌన్సిల్ కి తగు సూచనలు సలహాలు ఇచ్చి అభివృద్ధికి కృషిచేయాలని తెలియజేస్తూఅభినందించారు



## పురిటిపెంట కు శ్రీమతి రేగ లత ఎన్నిక

గజపతినగరం మండలం, పురిటి పెంట మండలప్రాదేశిక సభ్యురాలిగా (ఎం.పి.టి.సి) శ్రీ రేగ సురేష్ (గోవింద) గారి సతీమణి శ్రీమతి రేగ లత గారు అత్యధిక మెజారిటీతో గెలుపొందారు. ఆమెకు లేఖ తరపున అభినందనలు.



## చినవాడాడ కు శ్రీమతి విజయలక్ష్మి ఎన్నిక

శ్రీకాకుళం జిల్లా గార మండలం, చినవాడాడ గ్రామం నుంచి వాడాడ మండల ప్రాదేశిక సభ్యురాలిగా (ఎం.పి.టి.సి) మన వైయస్ ఆర్ సి పీ ప్రముఖ నాయకులు శ్రీ వాడాడ వెంకట నారాయణ మూర్తి గారి సతీమణి, రాజకీయ నాయకురాలు అయిన శ్రీమతి వాడాడ విజయలక్ష్మి గారు విజయం సాధించారు. ఆమెకు అభినందనలు .



## బెలగాం కు శ్రీ సంతోష్ కుమార్ ఎన్నిక

శ్రీకాకుళం జిల్లా కవిటి మండలం బెలగాం పంచాయితీ ఎంపీటీసీ సభ్యులుగా సంతోష్ కుమార్ పట్నాయక్ 19-9-2021 నాడు ప్రారంభమైన ఓట్ల లెక్కింపులో 527 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. వారికి హృదయపూర్వక అభినందనలు.



# సౌభ్రాతృత్వ పుట —ఆంధ్ర ప్రదేశ్



## ఉచిత వివాహ పరిచయ వేదిక

విశాఖ శిష్టకరణ సేవా సంఘం, కంచరపాలెం మరియు ఆలిండియా శిష్టకరణ మేరేజ్ బ్యూరో వారి ఆధ్వర్యంలో 26-9-2021 ఆదివారం సాయంత్రం 3గం కు ప్రారంభమై విజయవంతంగా జరిగిన వధూవరుల వివాహ పరిచయ వేదిక.

ముందు నిర్ణయించిన ప్రకారం ఈరోజు 26-9-2021న తుఫాను వర్షం ఉన్నప్పటికీ అందరికీ తెలియపరిచాము వారిని నిరుత్సాహపరచడం ఇష్టంలేక తప్పకుండా ఈ వివాహ పరిచయ వేదిక కార్యక్రమం నిర్వహించాలని అనుకున్నందుకు సుమారు 200 మంది తల్లిదండ్రులు హాజరయి ఉచితంగా అందజేసిన వధూవరుల వివరాల బుక్ లెట్ ను తీసుకున్నారు. ముందుగా సర్వశ్రీ బలివాడ అప్పల నరసయ్యగారు, బలివాడ హరిబాబుగారు, శ్రీమతి కీర్తిపట్నాయక్ గారు, శ్రీమతి పావనిగారు, సర్వశ్రీ సూర్యకుమార్ సేన్ గారు, బాసూరు శ్రీనివాస్ గారు, సదాశివుని లక్ష్మణరావు గారు తదితర కమిటీ సభ్యుల సమక్షంలో వధూవరుల వివరాల బుక్ లెట్ ఆవిష్కరించడం జరిగింది. తరవాత హాజరయిన అందరికీ ఉచితంగా అందజేయడం జరిగినది. వర్షంకారణంగా హాజరు కాలేకపోయిన వారు ఈ ఉచిత బుక్ లెట్ ను కంచరపాలెం శ్రీహరిబాబుగారి ఇంటివద్దనుండి మరుచటి ఆదివారంనాడు పొందవచ్చును. వారి మొబైల్ ఫోన్ నెం - 94947 4583.

ఈ కార్యక్రమానికి దూర ప్రాంతాలైన కాకినాడ, విజయవాడ, శ్రీకాకుళం తదితర ప్రాంతాల నుంచి హాజరయారు. హాజరయిన వారందరూ తమ తమ అబ్బాయి అమ్మాయి వివరాలను నింపి కమిటీకి అందజేశారు.

వాతావరణం సహకరించనప్పటికీ ఈ కార్యక్రమం విజయవంతం చేసినందుకు అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమం తమ ఇంటి ఆవరణలో జరుపుకోవడానికి అనుమతిచ్చిన డా. బగ్గాం శరత్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.








## శ్రీ శుభ బలరాం చారిటబుల్ సేవా ట్రస్ట్ గురుపూజోత్సవం

శ్రీ శుభ బలరాం చారిటబుల్ సేవా ట్రస్టు ఆధ్వర్యంలో వెల్లంకి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మరియు వెల్లంకి ఎంపీపీ స్కూల్లో 10 గంటలకు గురుపూజోత్సవం వేడుకలు ఉపాధ్యాయులు, విద్యార్థుల మధ్య ఘనంగా జరిగాయి. ప్రధానోపాధ్యాయులు, ఎన్‌డి బాబూలాల్, అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ముందుగా సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు. వేశారు. ఆయన ఈ నందర్భంగా మాట్లాడుత్తూ, సర్వేపల్లి రాధాకృష్ణ, జీవిత చరిత్రను, విద్యార్థులకు వివరించారు. వెల్లంకి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి, 10వ తరగతి విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణ జీవిత చరిత్ర గురించి వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విద్యార్థులకు, బహుమతి. ప్రదానం, ఉపాధ్యాయులకు మొక్కలు పంపిణీ కార్యక్రమం, శ్రీ శుభ బలరాం చారిటబుల్ సేవా ట్రస్టు చైర్మన్ పి.వి.వి. ప్రసాదరావు పట్నాయక్, బిజేపి జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా రెండు న్యూల్ విద్యార్థులకు స్నాక్స్ కూడా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. విద్యార్థులు బాల్యంలో తల్లిదండ్రుల తర్వాత ఉపాధ్యాయులే విద్యార్థులను ఉన్నతమైన శిఖరాలను, విద్యావంతులుగా తయారుచేసి దేశానికి మేధావులను అందించిన ఘనత ఒక్క ఉపాధ్యాయ వృత్తికే ఉందని అన్నారు. ఈ సందర్భంగా (గ్రామపంచాయతీ ఉప సర్పంచ్, బెస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు కంచరాపు శ్రీనివాసరావు, స్వచ్ఛంద సేవకులు, కొర్రయి తేజ ఆశిష్, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు, న్వచ్ఛంద సేవకులు, జన చైతన్య దళం అధ్యక్షులు, గోలి సతీష్, గురుపూజోత్సవం సందర్భంగా, నర్వేపల్లి రాధాకృష్ణ గురించి, విద్యార్థులకు అవగాహన పరిచారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఉపాధ్యాయ బృందం, మరియు ఎం.పీ.పీ, స్కూల్ ధానోపాధ్యాయులు, యు.వి.ప్రసాదరావు, మరియు ఉపాధ్యాయ బృందం, మరియు బిజేపి నాయకులు, గండి లక్ష్మిరావు, మాద బత్తుల బుజ్జి, వృక్ష ఫౌండేషన్ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.





## గ్రామ దేవతలను ప్రార్థించండి

సమాజంలో ప్రకృతి వైపరీత్యాలు, అంటు రోగాలు ప్రబలకుండా ఉండాలంటే గ్రామ దేవత లను పూచించాలని బాల త్రిపుర సుందర పీఠాధిపతి కపిలేశ్వరానందగిరి స్వామీజి అన్నారు. బారువ గ్రామంలో భక్తులను ఉద్దేశించి స్వామీజి ప్రసంగించారు.

గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించాలని, నెయ్యి, వేపాకు వంటి బెషధాలతో హోమాలు, నిర్వహించాలన్నారు.

తీర ప్రాంతంలోని ప్రజలను చైతన్య పర్చేందుకు ఇచ్చా పురం నుంచి తడ వరకు పాదయాత్ర చేపడు తు న్నట్లు పేర్కొన్నారు.

ఆయనతోపాటు శిష్టకరణం కార్పొరేషన్. డైరెక్టర్ సదాశివుని కృష్ణ, పలాస ప్రభుత్వ ఆస్పత్రి కమిటీ అధ్యక్షుడు డబ్బీరు భవాని, శిష్టకరణం ప్రతినిధులు జె.మోహన్‌రావు, డి.వి రఘు తదితరులు పాల్గొన్నారు.



# సౌభ్రాతృత్వ పుట —ఒడిశా

## వయో వృద్ధులకు సత్కారం

శిష్టకరన్ అసోసియేషన్ భువనేశ్వర్, ఒడిశా సూపర్ సీనియర్ సిటిజన్లు శ్రీ ఉదండ సూర్యనారాయణ పట్నాయక్ మరియు శ్రీమతి ఉదండ పర్బతి పట్నాయక్ 19 సెప్టెంబర్ 2021 న ఇనిస్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్స్ ఆడిటోరియంలో వార్షిక సమావేశంలో సత్కరించారు.



## వార్షిక జనరల్ బాడీ సమావేశం

శిష్టకరణం అసోసియేషన్ భువనేశ్వర్, ఒడిషా వార్షిక జనరల్ బాడీ సమావేశం (ఏ జి ఎమ్)19 సెప్టెంబర్, 2021 ఆదివారం ఉదయం 10 గంటల నుండి రెడ్‌క్రాస్ భవన్ యూనిట్. 4 కి ఎదురుగా ఉన్న ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ ఆడిటోరియంలో జరిగింది. భోజనం తరువాత. ప్రతి ఒక్కరూ సమాజం యొక్క ఉద్ధరణపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ సమావేశాలు మరియు పరస్పర చర్యలను ఆస్వాదించారు. సూపర్ సీనియర్ సిటిజన్లు శ్రీ ఉదండ సూర్యనారాయణ పట్నాయక్ మరియు శ్రీమతిలను సన్మానించే అవకాశం లభించినందుకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఉదండ పర్బతి పట్నాయక్. ఖుర్దా సిస్తకరణం అసోసియేషన్ మరియు బెర్హాంపూర్ శిష్టకరణ అసోసియేషన్ కూడా ఈ కార్యక్రమానికి హాజరైనందుకు వారు సంతోషించారు.




ఎడమ నుంచి: శ్రీ జెసి పట్నాయక్, ప్రధాన కార్యదర్శి; డా.రఘుపాత్రుని భీమరావు, అధ్యక్షులు; డాక్టర్ కెఎల్ నారాయణ, ముఖ్య అతిథి; శ్రీ ఆర్.వి. ప్రసాద్; గౌరవ అతిథి మరియు శ్రీ ఆర్ గోవింద రావు, కోశాధికారి.





# సౌభ్రాతృత్వ పుట —పశ్చిమ బెంగాల్

## దుర్గ పూజలకై ముస్తాబవుతున్న మా ఖరగపూర్

దుర్గాపూజ అస్థిర మంటపాలు ఎక్కడికక్కడే తయారవుతున్నాయి ఒక్కొక్క మంటపం ఒక్కొకో విధంగా తయారు చేస్తారు. కొన్ని మంటపాలు భారత దేశంలో ప్రఖ్యాతి చెందిన మందిరాలు, చారిత్రాత్మక కట్టడాలకు పోలి ఉంటాయి. మంటపాలు తయారీకి లక్షలు ఖర్చు పెడతారు. రంగు రంగు దీపాలతో దేవి మంటపాలను అందంగా అలంకరిస్తారు. దారి పొడవునా రంగు రంగు దీపాలతో "భూతల స్వర్గం"లా ఉంటుంది.పెద్ద పెద్ద డప్పుల శబ్దాల మధ్య, దేవి మంత్రాలతో ఊరంతా దద్దరిల్లుతుంది.

రాత్రి పగళ్లు తేడా లేకుండా దేవీ దర్శనాలకై రోడ్లంతా జన సందోహంతో నిండి ఉంటుంది. బెంగాలీలు ఈ అయిదు రోజులు ఇండ్లలో వంటలు చేసుకోరు. ప్రతి పూజా మంటపాలలో ఉదయాన్నే లేచి స్నానం చేసి రంగు రంగు చీరలు ధరించి ముస్తాబై, జుత్తు విరబూసుకుని ఆభరణాలతో నిజంగా దుర్గ దేవుళ్ళ తయారై పెండాళ్ళలో కూర్చుంటారు. అక్కడే ఖిచిడీ, రుచి కరమైన వంకాయ, ఆలుగడ్డలు, పొటల్స్, గుమ్మడి కాయ, బచ్చలి ఆకులు, కాడలు వేసిన రుచికరమైన కలగూర తప్పని సరిగా ఉంటుంది. దుర్గ దేవికి అతి ప్రీతికరమైన కూరే ఈ కలగూర. పాయసం, స్వీట్లు, అద్భుతమైన టమాటా చట్నీ, అప్పడాలు, ఆ ఖిచిడీతో వడ్డిస్తారు. ఆ ప్రసాదాన్ని భుజించి దేవి దర్శనాలకు గుంపులుగా వెళతారు. దారి పొడవునా పూజలకై తయారైన హోటళ్లలో ఫాస్ట్ ఫుడ్డులు, ఇడ్లి, దోసలు వడలు, పానీ పూరి, కూల్ డ్రింక్స్, టీ, కాఫీలు త్రాగుతూ ఇండ్లకు తిరిగొస్తారు. మళ్ళీ రెండో రోజు అదే పని.

దూర ప్రదేశాలలో నివసిస్తున్న బంధువులు స్నేహితులు ఈ వేడుకలు చూచి తరిస్తారు.ఆ అయిదు రోజులు వంగ గడ్డపై దుర్గా దేవి సంచరిస్తారని ప్రజల్లో ఒక నమ్మకం. ప్రతి ఇల్లు చుట్టాలు, బంధువులతో కిటకిట లాడుతూ ఉంటుంది.

ప్రతి రోజు దేవి దర్శనానికి వెళ్లిన వారందరితో దేవికి పుష్పాంజలి జరిపిస్తారు. దశమి రోజు దుర్గాదేవికి పూజలు, వస్త్రాలు సమర్పిస్తారు. మహిళలు దేవి చెక్కెళ్ళకు కుంకుమ రాసి, అక్కడ గుమగూడిన వాళ్ళందరూ హోలీ పండగలా ఒకరి చెక్కిళ్ళకు మరొకరు కుంకుమ రాసుకొని దేవికి ఆనంద పరిచి "తల్లీ మళ్లీ త్వరగా రమ్మ"ని ఆహ్వానిస్తారు. అదే రోజు మా ఖరగపూర్ రావణ మైదానంలో ఆది నుండి వస్తున్న సంప్రదాయం రావణ దహనం. దూర ప్రదేశాల నుండి ఈ దహన కార్యక్రమం చూడడానికి వస్తుంటారు.




రోజులు మారినా, మన జీవన విధానంలో ఎనలేని మార్పులు వచ్చినా, మన పండగలు, పబ్బాలను మనం విడిచి పెట్టినా, ఇప్పటికి ఎప్పటికి మారనిది బెంగాల్లో దుర్గా పూజల సాంప్రదాయం. ఆ ఉత్సాహం, ఆ ఆనందం యువతలో కూడా కనపడడం విశేషం. దుర్గా పెండాలల్లో చిన్ననాటి స్నేహితుల చెదిరిపోయిన స్నేహితులు కలుస్తుంటారు. గడిచిన రోజులను గుర్తు చేసుకొని ఉన్న కొన్ని రోజులు ఆనందంగా గడిపేస్తారు.

*ఖరగపూర్ వాస్తవ్యులు శ్రీ వాడాడఉమామహేశ్వరరావు గారి రచన ల నుండి సేకరణ.*

*- జె వి చంద్రబాబు*



# సౌభ్రాతృత్వ పుట —ఛత్తీస్ గఢ్

## శ్రీ కపిలేంద్ర స్వామి వారి పాదయాత్ర విశేషాలు

వాకర్స్ ఇంటర్నేషనల్, ఆదిత్య వాకర్స్ క్లబ్ ఆధ్వర్యం లో 8-9-2021 నాడు శ్రీకాకుళం పట్టణంలోని పాతశ్రీకాకుళం శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ తల్లి ఆలయ ప్రాంగణం లో లోక కళ్యాణార్థం , త్రిపుర (అగర్తలా) నుండి విచ్చేసిన శ్రీశ్రీశ్రీ కపిలేశ్వరానందగిరి స్వామీజీ గారు దేవి హోమం ఘనంగా నిర్వహించారు. ప్రస్తుత కరోనా పరిస్థితి, ప్రకృతి వైపరీత్యాలు నుండి ఎదుర్కొనుటకు సహజవనరుల , వృక్ష, వన్యప్రాణి సంరక్షణ మరియు ప్రకృతి సమతుల్యం పాటించాలని స్వామీజీ అన్నారు. వాకర్స్ ఇంటర్నేషనల్ గవర్నర్ శ్రీ పోలుమహంతి ఉమామేశ్వరరావు గారి ఆధ్వర్యం లో జరిగిన ఈ కార్యక్రమంలో, రిటైర్డ్ డి. ఈ.ఓ శ్రీ బలివాడ మల్లేశ్వరరావు గారు తదితరులు పాల్గొన్నారు.










గ్రామదేవతల ఆరాధన విశిష్టత
పట్టించుకుంటున్నారా?

- గ్రామదేవతలను నిత్యపూజా విధానాల్లో కొలవడం ద్వారానే దుష్టశక్తుల నుంచి రక్షణ లభిస్తుంది
- సనాతన ధర్మానికీ, పూజలకూ ప్రాధాన్యతనివ్వాలి
- నిత్య పూజలు లేకపోవడం తప్పు.. ఆ తప్పులే శాపాలవుతున్నాయి
- ప్రకృతి వైపరీత్యాలను మోసుకొస్తున్నాయి
- నాగసాధు గురు శ్రీ కపిలేశ్వరానంద స్వామీజీ
- అరసవల్లి, శ్రీకూర్మం ఆలయాల్లో పూజలు

## శ్రీ రమేష్ పట్నాయక్, శ్రీమతి సంధ్యా రాజ్ లకు ఎఐటిసిడబ్ల్యుఎలో గౌరవ సత్కారం

శ్రీ బి. రమేష్ పట్నాయక్ గారు అఖిల భారత తెలుగు కమ్యూనిటీ వెల్ఫేర్ అసోసియేషన్ 2021 సెప్టెంబర్ 19 న ఛత్తీస్‌గఢ్ రాయ్‌పూర్ హోటల్ గ్రాండ్ రాజ్‌పుతానలో నిర్వహించిన వార్షిక సమావేశానికి గౌరవ అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా తనను సన్మానించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. సదస్సును ప్రారంభించడానికి దీప్ కుంజికాను వెలిగించే అవకాశం ఆయనకు లభించింది. మానవాళికి ఆయన చేసిన నిస్వార్థ సేవను గుర్తించి సత్కరించారు. భారతదేశంలోని వివిధ రాష్ట్రాలు మరియు దాదాపు 18 ఇతర దేశాలలో నివసిస్తున్న తెలుగు కమ్యూనిటీని ఒకే గొడుగు కిందకు తీసుకురావడం గొప్ప చొరవ అని ఆయన అన్నారు. బృందానికి నాయకత్వం వహిస్తున్న దాని వ్యవస్థాపక అధ్యక్షుడు శ్రీ పిఎస్ఎన్ మూర్తికి హ్యాట్సాఫ్. హోస్ట్ శ్రీ రాళ్లపల్లె మురళి, ప్రెసిడెంట్, శ్రీ శ్రీనివాస్ రెడ్డి, సెక్రటరీ మరియు అతని మొత్తం బృందం అద్భుతమైన ఏర్పాట్లు చేసారు. నేనుచత్తిస్గఢ్ బృందాన్ని అభినందిస్తున్నాను."

అలాగే శ్రీ మంత్రి సంధ్యా రాజ్ ను, సంఘ సంక్షేమానికి ఆమె అందించిన విశేష కృషిని గుర్తించి, అఖిల భారత తెలుగు సంఘం సత్కరించింది. అదే కార్యక్రమంలో ఆమెకు ఈ గౌరవం లభించింది.

'లేఖ' టీమ్ నుంచి ఇద్దరికీ అభినందనలు.








## సౌభ్రాతృత్వ పుట —ఛత్తీస్ గఢ్



# తిలక్ భారతి స్కూల్ లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు తిలక్ భారతి స్కూల్ రాయపూర్ లో5 సెప్టెంబర్ సెప్టెంబర్లో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినాన్ని టీచర్స్ డేగా జరుపుకుంటారు, ఈ సంవత్సరం తిలక్ భారతిలో ఇది ప్రత్యేకమైనది.

మహమ్మారి కారణంగా విద్యార్థులందరూ తమ ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. స్టాఫ్ శ్రీమతిఎం. ఏ.సరస్వతి వందనం తరువాత రిటైర్డ్ ఉపాధ్యాయులను సన్మానించారు మరియు ఉపాధ్యాయులందరికీ రెట్టింపు మొత్తాన్ని బహుమతిగా ఇచ్చారు. ఇప్పటి కాలం లో పాఠశాల నిర్వహణ అనేది నిర్వహణ కోసం ఒక కఠినమైన పని.

ఆనందభాష్పాలతో దేశ శిల్పికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి అనే సంతోషకరమైన సందేశం సమాజానికి అందించబడింది. ఈ ఉద్వేగభరితమైన క్షణం టి బి ఎస్ పూర్వ విద్యార్థి మరియు కామన్వెల్త్ ఆటల బంగారు పతక విజేత, ఇటీవల డి ఎస్ పీగా నియమితులైన రుస్తమ్ సారంగ్ ద్వారా ఉపాధ్యాయులను సత్కరించడంతో చిర స్మరణీయమైనది.

శ్రీమతి రాజకుమారి పాత్రో గారి తో

— జె వి చంద్రబాబు









# రాజస్థాని వస్త్రధారణ — వినూత్న మహిళా కార్యక్రమము

ఛత్తీస్గఢ్లోని శిష్టకరణం మహిళలు , బంధువులతో సమయాన్ని ఉత్సాహంగా జరుపుకుంటారు.ఇతర రాష్ట్రాలకు మరియు దాని సంఘాలకు అనేక కుటుంబాలకు ఆదర్శంగా నిలుస్తున్నారు. వారు ఎల్లప్పుడూ పార్టీకి సిద్ధంగా ఉంటారు, ఈవెంట్లను సృష్టించడానికి మరియు ఒకరికొకరు మద్దతు ఇవ్వడానికి సిద్ధంగా ఉంటారు. కోవిడ్ మహమ్మారి కారణంగా లైవ్ గెట్ టుగెదర్ 3 నెలలకు ఒకసారి తగ్గించబడింది. ఈసారి రాజస్థానీ డ్రెస్ కోడ్ ... వద్ద ......17 కంటే ఎక్కువ మహిళలు పాల్గొన్నారు.














# సౌభ్రాతృత్వ పుట —ఎ.ఐ.పి.ఎస్.కె.ఎ

## ఉపాధ్యాయుల దినోత్సవం

ఏ ఐ పి స్ కె ఏ ఉపాధ్యాయుల దినోత్సవం, సెప్టెంబర్ 5, 2021 ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ఆకర్షణీయమైన వాట్సాప్ ఈవెంట్‌తో జరుపుకుంది. ఎప్పటిలాగే, ఇది మరొక చక్కని మరియు వినూత్న కార్యక్రమం. పాల్గొనేవారి వివరాలు మునుపటి రోజున విడుదల చేయబడ్డాయి. వయస్సు వారీగా, రెండు వర్గాలు విభజించబడ్డాయి. 15 ఏళ్లలోపు, ఇష్టమైన టీచర్‌పై చేతితో తయారు చేసిన గ్రీటింగ్ కార్డులు లేదా 5 లైన్‌లు అడిగారు; 15 సంవత్సరాలకు పైగా, వీడియోలు పోస్ట్ చేయాల్సి ఉంది. జట్టు సభ్యులు శ్రీమతి. బి. రష్మి పాల్గొనేవారి కోసం ఇన్‌పుట్‌లను పోస్ట్ చేసారు, అయితే శ్రీ బి. శశాంక్ ఏ ఐ పి స్ కె ఏ కుటుంబాన్ని నిరంతరం ప్రేరేపిస్తూ, ప్రతి పాల్గొనేవారిని తన వ్యాఖ్యలతో ప్రోత్సహించారు. ఆన్‌లైన్ తరగతులపై సమస్యలను పరిష్కరించమని వారు అడిగిన ప్రస్తుత పరిస్థితులకు ఇది సంబంధితంగా రూపొందించబడింది. విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రుల కోసం ప్రత్యేకంగా వేడుక కోసం ఈ బృందం ప్రత్యేకంగా రూపొందించబడింది.

*- వందన ఆదివిష్ణువు*



















## కొత్త వాట్సాప్ గ్రూప్ - "బాల వేదిక"

ఏ ఐ పి స్ కె ఏ మరొక కొత్త వాట్సాప్ గ్రూప్ తెరిచింది - "బాల వేదిక" ప్రత్యేకంగా పిల్లల కోసం ఆన్‌లైన్ ప్లే స్కూల్ లాగా రూపొందించబడింది. ఇది పాటలు, నృత్యాలు, డ్రాయింగ్‌లు, పారాయణాలు మొదలైనవి కలిగి ఉంటుంది. పేర్లతో చక్కగా రూపొందించిన బృందాన్ని ప్రకటించారు. సమూహంలో చేరడానికి, ఈ లింక్‌ని అనుసరించండి:

https://chat.whatsapp.com/L1BisFKJB4n7dZlEP94JNd

రిజిస్ట్రేషన్ల కోసం మరొక లింక్ త్వరలో విడుదల చేయబడుతుంది.

## గణేష్ ఉత్సవ్

ఏ ఐ పి స్ కె ఏ వారు వినాయక చవితి సందర్భముగా ఈ సందర్భానికి సంబంధించిన మరో ఈవెంట్‌ని ప్లాన్ చేస్తోంది. ఆసక్తి గల అభ్యర్థులు వినాయకుని గురుంచి ,నేర్చుకోవలసిన వారి స్వంత భాషలో వ్రాతపూర్వకంగా సమర్పించమని అభ్యర్థించారు. నెట్ నుండి కాపీ చేయడం అనుమతించబడదు అని షరతులు పెట్టబడ్డాయి. పాల్గొనేవారు తమ స్వీయ రచనల ను పంచుకున్నారు మరియు జట్టు సభ్యుల ప్రశంసలతో రోజు ముగిసింది.






# సౌభ్రాతృత్వ పుట —కలం స్నేహితులు

## కవితల తో ఉపాధ్యాయ దినోత్సవం కరణాల సందడి

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్ష
జ్ఞానాన్ని ప్రసాదించే గురువులు
లేదా
పూజ్యులు సర్వేపల్లి రాధాకృష్ణన్ గారు
అందరి ఆనందం పంచుకోవాలని ప్రతి క్షణం తహ తహ లాడే వేదిక
మన కలం స్నేహితులు కళావేదిక
మన సామాజిక వర్గం సంతోషించే సాహితి కార్యక్రమాల నిరంతరం
మనవారు పాల్గొనడం మనకు
మన శిష్టకరణ సమాజానికి
పువ్వులాంటి అక్షరాలను మాలగా మార్చి తెలుగుభాషా కళామతల్లి కి సమర్పించగా
మనమందరం రాముని సేనలో సేవ కోసం నరులే కాదు వానరులు కాకుండా ఉడుతాభక్తి తో సహాయం చేయగా వారధి కాగలగా ఎంతటి దేవుడైన రాముడికి అంతమంది సహాయం అందించారంటే ఆ జన్మ ధన్యం కాగా మనం కూడ మన తెలుగుతల్లి కి ఇపుటి రాబోయే తరం కూడ వారదిగా మనందరం సహాయసహకారాలు అందించి విజ్ఞాన దిశగా మన సమాజం పయనించాలని కోరుతూ!
మీ
బలివాడ సత్యారావు
కలం స్నేహితులు కళావేదిక అడ్మిన్ బృందం
ఎందరో మహానుభావులు
కవనరంగానికి ఆశీశ్శులు
అందజేసి అందెవేసినచేయిగ
అందమైన కళావేదికలో
ఆశీనులై అందరి మన్ననలు
అందుకున్న అభిమానధనం
కలం స్నేహితులు కళాభిమానం
ప్రతిరోజు ఏదైన రాయాలన్న కలం
కరణమంటే కలం తో చెప్పగలరు
అన్న నానుడి నిజం చేయాలన్న తపనం
ఆ స్ఫూర్తి తో ముమ్ముందు మనగళం
రాజీపడని రారాజు మన కవికులం
కవనత్వానికి ఆయువుపోద్దామని ఆశయం
అలసత్వానికి స్వస్తిచెపుదాం
అందమైన తెలుగుపదాలకు
అక్షరమాల కడుతూ!
తెలుగుతల్లి మెడలో వేసి
మన మాతృభాష ఋణం తీర్చుకొనగ కలం స్నేహితులు బృందం
మన సమాజానికి అక్షరవెలుగై ప్రకాశించగ మనం
ఈర్ష్యాద్వేషాలకు తావులేని మనబృందం
తెలుగు బాషాభిమానం
ప్రపంచ సమాజాన మనజాతి కలం అక్షరవెలుగు నింపుదాం
బలివాడ సత్యారావు
విశాఖపట్నం

## కాళోజి, గురజాడ, బాలు జ్ఞాపకాలు

ప్రజాకవి కాళోజీ నారాయణరావు గార్ని పుష్పమాలతో సత్కరిస్తున్న సహదయసాహితి కార్యదర్శి శేఖరమంత్రి ప్రభాకర్

(1995లో విశాఖపట్నం కళాభారతి ఆడిటోరియంలో)

తొలి దశ తెలంగాణ ఉద్యమ కారుడు, తెలంగాణ ప్రజా కవి,నిజాం మరియు రజాకారుల అకృత్యాలను కలముతో ఎండగటిన తెలుగు బిడ్డ భారతదేశం గర్వించదగ్గ ప్రజాకవి కాళోజి నారాయణ రావు గారికి జన్మదిన సందర్భంగా జోహార్ లు.

శ్రీ గురజాడ అప్పారావు గారి 160 జయంతి సందర్భముగాఆయన రచనా అవలోకనం మరియు శ్రీ బాలసుబ్రహ్మణ్యం గారి ప్రథమ వర్ధంతి సందర్భముగా ఆయన తో పంచుకున్న క్షణాలను కవితల రూపము లో వెల్లడించారు.







## పత్రికలలో మన రచయితల పిల్లల సాహిత్యం

బెలగాం భీమేశ్వర రావు గారు మరియు బెహరా ఉమామహేశ్వరరావు గారు పిల్లల సాహిత్యం యొక్క మంచి రచయితలు. వీరి రచనలు అనేక రోజువారీ దిన పత్రికలలో ముద్రించబడుతుంటాయి. ఇక్కడ తాజా ఉదాహరణలు.



### గోరంత దీపం.. కొండంత వెలుగు!

– బెహరా ఉమామహేశ్వరరావు



చిన్నారి
విజయవాడ 8
గురువారం 9 సెప్టెంబర్ 2021

### గురుపూజ

- బెలగాం భీమేశ్వరరావు
99895 37835

Thu, 09 September 2021
epaper.prajasakti.com/c/63001815

# సౌభ్రాతృత్వ పుట —కలం స్నేహితులు

## చిత్ర కవితలు

01/09/2021 సదాశివుని లక్ష్మణరావు గారి మిత్రుడు కీ. శే. కొలను వేంకటదుర్గాప్రసాద్ (బాబు) గారు వేసిన కార్టూను.
08/09/2021 - చిత్రం, "దాగుడు మూత దండాకోర్". .
15/09/2021 - ఉమ్మడి కుటుంబ ఆనందాలు.
22/09/2021 - కోతి విన్యాసాలుతో తాత.
29/09/21 - ఒక వస్తువు మోసే చీమ చిత్రం.
మొత్తానికి అయిదు వారాలు అయిదు చిత్రాలతో విభిన్నముగా చిత్రకవితోత్సవము 40-45 కవులు ప్రతి వారం పాల్గొని విజయవంతం చేశారు, అని శ్రీ గౌరిప్రసాద్ కరకవలస, చిత్రకవిత నిర్వాహకులు తెలిపారు.














## శ్రీమతి జ్యోతి కుమారి కి సన్మానం

శ్రీమతి మణిపాత్రుని జ్యోతికుమారి గారు విద్యాశాఖ రీజనల్ జాయింట్ డైరెక్టర్ గా గతనెల బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా అభినందనలు తెలియజేస్తూ ఈ రోజు 19-9-2021 ఆదివారంనాడు సాయంత్రం 4గం.కు మన కలం స్నేహితులు బృందం తరపున విశాఖపట్నంలోని వారి నివాసంలో దుశ్శాలువతో సత్కరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో శ్రీ సదాశివుని లక్ష్మణరావు మరియు శ్రీ శేఖరమంత్రి ప్రభాకర్ గారు పాల్గొన్నారు.



## 500 ప్రభా కిరణాలు పూర్తి

నా మొదటి ప్రభాకిరణం

*అంతరంగ ప్రక్షాళన యే*
*భక్తి*
*ఆత్మ సమర్పణ యే*
*పూజ*

సరిగ్గా గుర్తు లేదు కానీ, మే 5 , 2020 అనుకుంటా. పూణే లో ఉన్నప్పుడు సమయం ఖర్చు చేసు కోవడానికి రాయడం మొదలు పెట్టాను.

116 రాసి అపెద్దామనుకున్నా మిత్రులు, ప్రముఖ సాహిత్య విమర్శకులు డాక్టర్ డి వీ సూర్యా రావు, డాక్టర్ కె జీ వేణు, నాగార్జున విశ్వ విద్యాలయమ్ పూర్వ వైస్ ఛాన్సలర్ డాక్టర్ వీ బాలమొహన్ దాసు గారు మిగతా మిత్రులు మీరు ఆపడానికి వీల్లేదు. ప్రభాకరుడు సహస్ర కిరణాలు ప్రసరించేవాడు కావున మాకు సహస్ర కిరాణాలు కావాలని కోరారు.

అందుకే ఆ ప్రమాణం తగ్గకుండా కష్టపడి విమర్శకుల ప్రశ్నలకు సమాధానాలు చెప్తూ రాస్తున్నాను.

ఈ కిరాణాలు దాదాపు 2000 మందికి మన దేశంలో కాకుండా ఇతరదేశాలకు కూడా వెళ్తాది. పర్సనల్ గా 100 మందికి, 16 గ్రూపుల్లో 2000 మందికి వెళ్తుంది. చాలా మంది వాళ్ల స్నేహితులకు కూడా ఫార్వర్డ్ చేస్తున్నారు



పుస్తకం రూపంలో చాలామంది కావాలన్నారు. మొదటి 400 కిరణాల లోనుండి 333 కిరణాలు ప్రింట్ కొసం ఇచ్చాను. 33 వేలు అవుతుంది 500 కాపీలకు. చాలామంది మిత్రులు తమవంతు సహకారం అందిస్తున్నారు

సమీక్ష ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త, గురువు అయిన డాక్టర్ చిలకపాటి విజయ రాఘవాచార్యులు (నెల్లూరు), కుర్తాళం పీఠాధిపతి శ్రీ సిద్దేశ్వరానంద భారతీ మహస్వామి వారు ఇతర ప్రముఖులు ఆశీస్సులు అందచేస్తారు.

*శేఖరమంత్రి ప్రభాకర్*

# వివాహ వేదిక



Vivaha Vedika
వివాహ వేదిక

వివహ వేదిక లేఖ తరఫు నుండి ఒక వినూత్న ప్రయత్నం. పెళ్లి సంబంధాలు ఒక సున్నితమైన విషయం గనుక మేము కొంత జాగ్రత్తతో వ్యవహరించడానికి ప్రయత్నిస్తున్నాము. మేము కేవలం కొద్దిమంది భావి వధూవరులతో ప్రారంభిస్తున్నాము. ఏవైనా దోషాలు, మినహాయింపులు లేదా తప్పు సమాచారం ఉంటె మమ్మల్ని మన్నించండి. సమయం వెళుతున్న కొద్దీ ఈ ప్రయత్నాన్ని మరింత మెరుగుపడతాం.

## భావి వధూవరులు



| | |
|---|---|
| పేరు | అకితా సాయి |
| ఇంటిపేరు | నడుకూరు |
| తండ్రి పేరు | రామశంకర్ |
| గోత్రం | కౌశ్యప |
| పుట్టిన తేది | 28-Oct-1992 |
| నక్షత్రం | అనూరాధ |
| ఎత్తు | 5' 3" |
| రంగు | సాధారణ |
| వృత్తి | PVT. ఉద్యోగి చెన్నై సొల్యూషన్స్ |
| పనిచేసే స్థలం | చెన్నై |
| విద్యార్హత | BE / B.TECH |
| ప్రాధాన్యత | పెద్ద నగరాల్లో ఏదైనా రంగం. |

| | |
|---|---|
| పేరు | తుషార |
| ఇంటిపేరు | సదాశివుని |
| తండ్రి పేరు | డాక్టర్ లక్ష్మీనారాయణ |
| గోత్రం | శ్రీవత్స |
| పుట్టిన తేది | 4-Dec-1991 |
| నక్షత్రం | విశాఖ |
| ఎత్తు | 5' 1" |
| రంగు | గోధుమ రంగు |
| వృత్తి | F1 విద్యార్థి జార్జియా స్టేట్ యూనివర్సిటీ |
| పనిచేసే స్థలం | GSU USA లో విద్యార్థి |
| విద్యార్హత | PH D విద్యార్థి |
| ప్రాధాన్యత | USA మ్యాచ్ |

| | |
|---|---|
| పేరు | పద్మిని |
| ఇంటిపేరు | దధిరావు |
| తండ్రి పేరు | డి.జగదీష్ |
| గోత్రం | భరద్వాజ |
| పుట్టిన తేది | 1-Apr-1994 |
| నక్షత్రం | శ్లేష |
| ఎత్తు | 5' 4" |
| రంగు | గోధుమ రంగు |
| వృత్తి | PVT. ఉద్యోగి అమెజాన్ |
| పనిచేసే స్థలం | హైదరాబాద్ |
| విద్యార్హత | B.COM |
| ప్రాధాన్యత | BTECH, MTECH, MCA, MBA |



| | |
|---|---|
| పేరు | వినయ్ చక్రవర్తి |
| ఇంటిపేరు | యేలూరి |
| తండ్రి పేరు | నాగేశ్వరరావు |
| గోత్రం | ధనసిరి |
| పుట్టిన తేది | 9-Oct-1984 |
| నక్షత్రం | ఉత్తరాభద్ర |
| ఎత్తు | 5' 8" |
| రంగు | తెలుపు |
| వృత్తి | GOVT. సేవ కెనరా బ్యాంక్ |
| పనిచేసే స్థలం | భీమవరం |
| విద్యార్హత | MCA |
| ప్రాధాన్యత | |

| | |
|---|---|
| పేరు | నరేష్ కుమార్ |
| ఇంటిపేరు | నందివాడ |
| తండ్రి పేరు | సింహాచలం |
| గోత్రం | విశ్వామిత్ర |
| పుట్టిన తేది | 20-Oct-1982 |
| నక్షత్రం | అనూరాధ |
| ఎత్తు | 5'11" |
| రంగు | తెలుపు |
| వృత్తి | PVT. ఉద్యోగి ICICI బ్యాంక్ |
| పనిచేసే స్థలం | హైదరాబాద్ |
| విద్యార్హత | MCA |
| ప్రాధాన్యత | డిగ్రీ, పాన్ -డింగ్ |

| | |
|---|---|
| పేరు | శివ కుమార్ |
| ఇంటిపేరు | మహంతి |
| తండ్రి పేరు | మన్మాధరావు |
| గోత్రం | నాగంగేశ్వర |
| పుట్టిన తేది | 21-Aug-1988 |
| నక్షత్రం | అనూరాధ |
| ఎత్తు | 5'11" |
| రంగు | తెలుపు |
| వృత్తి | PVT. ఉద్యోగి మర్చంట్ నౌకాదళం |
| పనిచేసే స్థలం | |
| విద్యార్హత | BE / B.TECH |
| ప్రాధాన్యత | ఏ స్నేహపూరితమైన కుటుంబం, పాన్- |

| | |
|---|---|
| పేరు | హరీష్ |
| ఇంటిపేరు | సంభూమహంతి |
| తండ్రి పేరు | భాస్కరరావు |
| గోత్రం | కాశెస్వర |
| పుట్టిన తేది | 28-Feb-1992 |
| నక్షత్రం | పూర్వాషాడ |
| ఎత్తు | 5' 6" |
| రంగు | తెలుపు |
| వృత్తి | PVT. ఉద్యోగి NISUM PVT లిమిటెడ్ |
| పనిచేసే స్థలం | హైదరాబాద్ |
| విద్యార్హత | BE / B.TECH |
| ప్రాధాన్యత | |

| | |
|---|---|
| పేరు | సూర్య వెంకట ప్రసాద్ |
| ఇంటిపేరు | మంత్రి |
| తండ్రి పేరు | మంత్రి సత్యనారాయణ |
| గోత్రం | కౌండిన్యస |
| పుట్టిన తేది | 21-Aug-1977 |
| నక్షత్రం | విశాఖ |
| ఎత్తు | 5' 5" |
| రంగు | తెలుపు |
| వృత్తి | PVT. ఉద్యోగి ఐసిఐసిఐ బ్యాంక్, విశాఖపట్నం |
| పనిచేసే స్థలం | విశాఖపట్నం |
| విద్యార్హత | MBA |
| ప్రాధాన్యత | ఏదైనా డిగ్రీ, పాన్ భారతదేశం, |

### మరిన్ని ప్రొఫైల్స్ ఆన్ లైన్ లో

ఈ పేజీలో కొన్ని ప్రొఫైల్స్ మాత్రమే ఇవ్వడం జరిగింది, కేవలం మీకు ఒక అవగాహన ఇవ్వడానికే. ఇంకా అనేక ప్రొఫైల్స్ కొరకు సందర్శించండి:

https://skiv.online/VivahaVedika/

SISTAKARANAM IKYAVEDIKA
ONE DIGITAL PLATFORM FOR ALL SISTAKARANAMS

*వివరాలకు సంప్రదించండి: నరేష్ దళిమంత్రి - 96405 67625*

## ప్రతిభాస్థలి

# ముంబై నుంచి శ్రీమతి వత్సలరావు క్రాఫ్ట్స్ వర్క్‌షాప్‌లు

'లేఖ' బృందం, ముంబైకి చెందిన శ్రీమతి వత్సల రావు ని వినాయక విగ్రహాల తయారీ విషయంలో కవర్ చేయాలి అని అను కుంటుండగా, ఆమె "బంబుల్ బీ" అనే బ్యానర్ ద్వారా ఆమె అనేక రకాల క్రాఫ్ట్ వర్క్‌లలో ఉన్నట్లు మాకు తెలిసింది. ఆమె కుటుంబాలు & కార్పొరేట్ రంగాల కోసం ఆన్‌లైన్ & లైవ్ వర్క్‌షాప్‌లను నిర్వహిస్తుంది. ఆమె పాల్గొనేవారిని ఆహ్వానిస్తూ, “మా అభిమాన గణపతి బప్పకు స్వాగతం చెప్పే సమయం వచ్చింది! మీ స్వంతంగా సృష్టించేటప్పుడు మాయాజాలం అనుభూతి చెందడం కంటే మనోహరంగా ఏముంటుంది? నేడు, సహజమైన, పర్యావరణ అనుకూలమైన మార్గాలు మన వ్యవస్థలో అత్యవసరం. కుండలు/ సేంద్రీయ మట్టి/ షడూ మతి (తెలుగులో బంక మట్టి) తో లభ్యమయ్యే టెర్రకోట మట్టితో ఈ విగ్రహాలు తయారు చేయబడ్డాయి. ఇమ్మర్షన్‌లో, వాటిని నీటిలో కరిగించవచ్చు. నేల నీటి మిశ్రమాన్ని మీ తోట/ కుండీలలో తిరిగి ఉపయోగించవచ్చు.

ఆమె ఆలోచనలు సీజన్‌కు అనుగుణంగా ప్రవహిస్తాయి, మన చుట్టూ మరియు మన చుట్టూ ఉన్న వివిధ పదార్థాలతో ప్రయోగాలు చేస్తున్నాయి. గణేష్ ఉత్సవ్, దీపావళి, దుసెరా, క్రిస్మస్, న్యూ ఇయర్, సమ్మర్ క్యాంప్‌లు, కార్పొరేట్ బహుమతులు & పుట్టినరోజులు. బంబుల్బీ టీనేజ్ వినీ వినూత్నమైన మరియు లీనమయ్యే వర్క్‌షాప్‌లతో పిల్లల సృజనాత్మకతను ప్రేరేపించడానికి ఆమె ప్రయత్నిస్తుంది. ఆమె ఎప్పటికప్పుడు మారుతున్న ఆలోచనలతో రంగులు మరియు క్రియేషన్స్ వచ్చే విధానాన్ని ఆమె ఇష్టపడుతుంది!

ఆమె అజయ్ అరుణ్ తక్కల్కర్ భార్య మరియు అరహా తల్లి. ఆమె J.J స్కూల్ ఆఫ్ ఆర్ట్స్, ముంబై నుండి వృత్తిపరంగా వాణిజ్య కళాకారిణి. ఆమె శ్రీ కుప్పిలి రాజా రామ్ మోహన్ రావు మరియు శ్రీమతి కె. ఉమారావు (కొండవల్స కుటుంబం) వారి కుమార్తె.

వివరాలకు: https://www.facebook.com/Bumblebee-Arts-Crafts-1455081204719160/

*- సంకలనం : వందన ఆదివిష్ణు*















# ప్రతిభాస్థలి

## బర్లీ సౌమ్య, లిటరరీ కల్నల్



బర్లి.సౌమ్య బర్లీ విజయకుమార్ హైద్రాబాద్ వారి సుపుత్రిక, ఇంటర్నేషనల్ నుండి సర్టిఫైడ్ కంటెంట్ రైటర్. ఆమె సైన్స్ ఫిక్షన్ " స్పేస్ సెక్టార్ అండ్ కయిల్స్ ట్రామా ", "మేజిక్ పోయెమ్స్" మరియు "ఆస్ట్రో పోయెమ్స్" పిల్లల పుస్తకాలు ఎడ్యుకేషన్ ప్రచురణలు, కిండ్ల్, అమెజాన్ మరియు బుక్స్ క్యామెల్‌లో అందుబాటులో ఉన్నాయి.

ఆమె స్టోరీ మిర్రర్ వారి "ఆర్మీ ఆఫ్ లిటరరీ వారియర్స్" లో "సాహిత్య కల్నల్" గా ప్రశంసించబడింది మరియు వారానికి రచయితగా చురుకైన నామినీ మరియు స్టోరీ మిర్రర్ రైటింగ్ ప్లాట్‌ఫాం అవార్డుల కోసం అత్యంత ప్రశంసలు పొందిన రచయిత.

అసాధారణమైన పనిని సమర్పించినందుకు INBW యొక్క ఎంపిక కమిటీ గౌరవ ప్రస్తావనతో ప్రదానం చేయబడింది. "ఇండీ క్రియేటర్" మరియు "ఉమెన్స్ వెబ్" లకు సాహిత్య పోస్ట్‌ల చురుకైన సహకారి.

పెయింటింగ్, బ్లాగింగ్ మరియు ట్రావెలింగ్ ఆమెకు గత కాలపు కార్యకలాపాలు.

ఫుడ్ నేర్డ్, ఆర్ట్-నేచర్ ప్రేమికుడు మరియు బిబ్లియోఫైల్. ఆమె ఇంజనీరింగ్‌లో ప్రొఫెషనల్ డిగ్రీ మరియు మేనేజ్‌మెంట్‌లో పోస్ట్ గ్రాడ్యుయేట్ డిగ్రీని కలిగి ఉంది. ఆమె యాదృచ్ఛిక అంశాలపై రాంబుల్ చేస్తుంది మరియు ఇతరులతో జ్ఞానాన్ని పంచుకోవడానికి ఇష్టపడుతుంది; యాంకర్ వేదిక ద్వారా బ్లాగ్ పాడ్‌కాస్ట్‌లను కూడా హోస్ట్ చేస్తుంది వివిధ అంశాలు. "ఒక సృజనాత్మక వ్యక్తి సాధించాలనే కోరికతో ప్రేరేపించబడ్డాడు, ఇతరులను ఓడించాలనే కోరికతో కాదు" అని ఆమె నమ్ముతుంది. ఆమె చెన్నైలో తన భాగస్వామితో పాటు భారతదేశంలోని దక్షిణ భాగంలో నివసిస్తుంది. ఆమె చాలా ఉత్తర మరియు దక్షిణ పర్యాటక ప్రదేశాలకు వెళ్లినందున ఆమె ఒక ప్రయాణ విశేషాధికారి.

మీరు రచయితను సంప్రదించవచ్చు:

polly.roll144@gmail.com/

https://www.bmsowmya.wordpress.com



THIS IS TO CERTIFY THAT

Barli sowmya

has successfully participated in India's leading online writing competition and submitted an extraordinary piece of work, written and compiled originally by them.

Certificate ratified by
THE SELECTION COMMITTEE,
INDIA'S NEXT BIG WRITER

INBW







## శ్రీమతి. వివేకా చౌదరి, సింగపూర్ గారి చిత్ర లేఖనం

సమాజంలోని ఎక్కువ మంది కళాకారులతో కనెక్ట్ అవ్వడం మరియు శ్రీమతి చౌదరి వివేక ద్వారా అందంగా చేసిన గణేష్ ఆర్ట్ వర్క్ మరియు అక్రిలిక్ పెయింటింగ్‌ను పంచుకోవడం పట్ల ‘లేఖ’ సంతోషంగా ఉంది.







## ఒడిశా చిన్నారి, చి॥ కె. గాయత్రి చిత్ర లేఖనం

మాఘవరం గ్రామం శ్రీ సూరిబాబు కుమార్తె ఒడిషా పిల్ల కాశిమహంతి గాయత్రి కళ. ఆమె 8 వ తరగతి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బోరుబద్రలో చదువుతోంది.













# మన సాంప్రదాయ సంపద

## దైవప్రార్థన



**ప్లవనామ సంవత్సర వినాయకచవితి శుభాకాంక్షలు**

"ఓం గం గణపతయే నమః"
తలచెదనే గణనాథుని
తలచెదనే విఘ్నపతిని
తలచిన పని కా దలచెదనే హేరంబుని
తలచెద నా విఘ్నమ్ములు తొలగుట కొరకున్
మ్రొక్కెద కరిముఖునకు
మ్రొక్కెద త్రిపురారి సుతుని మోదము తోడన్
మ్రొక్కెద విద్యల గురువుకు
మ్రొక్కెద ఫలసిద్ధి కొఱకు మునిగణపతికిన్

- సదాశివుని లక్ష్మణరావు, 10-9-2021

## పుట్టినరోజు శుభాకాంక్షలు సంస్కృతభాషలో

*జన్మదినమిదం అయి ప్రియ సఖే*
*శం తనోతు తే సర్వదాముదమ్*
*ప్రార్థయామహే భవ శతాయుషీ*
*ఈశ్వరః సదా త్వాం చ రక్షతు*
*పుణ్యకర్మణా కీర్తిమర్జయ*
*జీవనం తవ భవతు సార్థకమ్.*

**తాత్పర్యము:**
*అయి ప్రియ సఖే* .. ఓ ప్రియ నేస్తమా
*ఇదమ్ జన్మదినమ్* .. నీ ఈ పుట్టినరోజున
*శం* .. శుభం
*తనోతు* .. కలిగి
*తే* .. నీకు
*సర్వదాముదమ్* .. నిత్య ఆనందం కలగాలి
*భవ శతాయుషీ* .. నీకు 100 ఏళ్ల ఆయుష్షు కై
*ప్రార్థయామహే* .. ప్రార్థిస్తాము
*చ ఈశ్వరః సదా* .. మరియు ప్రభువు ఎల్లప్పుడూ
*త్వమ్* .. నిన్ను
*రక్షతు* .. రక్షించాలి
*పుణ్యకర్మణా* .. పుణ్యక్రియల ద్వారా
*కీర్తిమర్జయ* .. కీర్తిని సంపాదించాలి
*తవజీవనమ్* .. మరియు మీ జీవితం
*భవతు సార్థకమ్* .. సార్థకం కావాలి

## షట్చక్రములు



*గిరిధర్ గారు, సిద్ధ గురువులు శ్రీ బదరీ నారాయణ గారు మరియు శ్రీ లెస్లీ టెంపుల్ థరెస్టన్ లు అనుగ్రహించిన ఆధ్యాత్మిక అన్వేషకుడు.*

కుండలిని యోగా చేసే వారికి శరీరంలో చక్రాల గురించి తెలియును. నాడి వ్యవస్థలో అనేక చక్రాలు ఉన్నాయి. ప్రధాన నాడీలు కలిసే చోట చక్రాలు ఉంటాయి. సూక్ష్మశరీరంలో 7 ప్రధాన చక్రాలు కనిపిస్తాయి, అవి వెన్నెముక దిగువన మూలధర చక్రం, నడుము ప్రాంతంలో స్వాదిష్టాన, ఉదరం వద్ద మణిపూరక, గుండె ప్రాంతంలో అనాహత చక్రం, గొంతు మధ్యలో విశుద్ధి , మూడవ కంటికి సమీపంలో అజ్ఞా చక్రం, మరియు తల పైభాగంలో సహస్రారా. ఈ చక్రాలను వరుసగా గణేశుడు, బ్రహ్మ, విష్ణువు, రుద్రుడు, ఈశ్వరుడు, అర్ధ నారీశ్వరుడు, శివుడు పాలిస్తారు. శ్రీవిద్య, కౌల వంటి శక్తి పరంపరలలో యోగ లక్ష్యం ఈ చక్రాలను జాగృతి చేయడం. ఇద, పింగళ నాడులు ఈ చక్రాల గుండా వెళతాయి. శక్తి ప్రవాహం సాధారణంగా చక్రాల మధ్య బ్లాక్ చేయబడుతుంది. వీటిని ముడులు అంటారు. కుండలిని గురువు ద్వారా జాగృతి చేసినప్పుడు, అది సహజంగా తల పైభాగంలో బ్రహ్మ రంధ్రానికి పై దిశగా ప్రవహిస్తుంది. ముడులను తొలగించడం ద్వారా చక్రాలు ఒక్కొక్కటిగా జాగృతి చేయబడతాయి. దానివలన శక్తి ఈ చక్రాల ద్వారా సజావుగా ప్రవహిస్తుంది (చొచ్చుకుపోతుంది).

పరంపరపై ఆధారపడి, ఈ చక్రాలను జాగృతి చేయడానికి మంత్రాలను ఉపయోగిస్తారు. కుండలిని యోగాలో, ఈ కేంద్రాలను జాగృతి చేయడానికి చక్రధ్యానం ఒక పద్ధతి. చక్ర ధ్యానంలో, లం, వం, రం, యం, హం, ఓం, ఓమ్ బీజాక్షరాలను ఈ చక్రాలను జాగృతి చేయడానికి మరియు తెరవడానికి ఉచ్చరిస్తారు. సాధారణంగా మూలాధార చక్రానికి సమీపంలో నిద్రాణస్థితిలో ఉన్న కుండలిని జాగృతీకరణము చేయడానికి వివిధ తాంత్రిక సాధనాలు ఉపయోగించబడతాయి.

జన్మసమయంలో, విశ్వ శక్తి మానవ శరీరంలో చుట్టూ చుట్టుకున్న సర్పం వలె నిల్వ చేయబడుతుంది. కుండలిని జాగృతి చేయడానికి శ్రీవిద్య పరంపరలో చక్ర ధ్యానానికి బదులుగా మంత్రాలను అభ్యసిస్తారు. కుండలిని మేల్కొన్నప్పుడు లేదా మేల్కొన్న తరువాత సమయంలో పాముల కలలు కనడం చాలా సాధారణం. ఇది చాలా సానుకూల సంకేతం.

మూలాధార నుండి సహస్ర వరకు చక్రాలు వరుసగా సాకిని, కాకిని, లాకిని, రాకిణి, డాకిని, హాకిని, యాకిని వంటి విభిన్న యోగినిలచే నిర్వహించబడుతున్నాయి. కుండలిని యోగా అనేది పాత రోజుల్లో రహస్య తాంత్రిక అభ్యాసం, ఇది గురుపారంపర్యంగా మాత్రమే నేర్పబడుతుంది. అయితే ఆధునిక ప్రపంచంలో ఈ జ్ఞానం బహిరంగంగా అందుబాటులో ఉంది. ఇది అభ్యాసకుల మధ్య గందరగోళాన్ని కూడా సృష్టిస్తుంది. అర్హత కలిగిన గురువు యొక్క సరైన మార్గదర్శకత్వం లేకుండా కుండలినిని మేల్కొల్పడం చాలా క్లిష్టమైనది మరియు సంక్షోభాన్ని సృష్టించగలదు. అయితే, ఒక్కసారి, కుండలిని జాగృతి అయిన తర్వాత, అది స్వయంచాలకంగా ఉత్పత్తి చేయబడిన అపారమైన శక్తిని సమతుల్యం చేసుకునే దిశగా మరియు ఆధ్యాత్మికంగా సంతృప్తికరమైన జీవితం వైపు సాధకులను మార్గనిర్దేశం చేస్తుంది.

కుండలిని ప్రవహించినప్పుడు, ఒక వ్యక్తి అనిర్వచనీయమైన ఆనందానుభూతికి లోనవుతాడు. ప్రపంచంలో మరే విషయము ఇటువంటి అనుభవాన్ని ఇవ్వలేదు.

బ్రహ్మ రంధ్రం (సహస్రార) తెరుచుకున్న వారు బ్రహ్మ రంధ్రం నుండి నేరుగా శరీరంలోకి విశ్వ శక్తిని తీసుకోవచ్చు.

## గోత్రం అంటే ఏమిటి?

సైన్సు ప్రకారము మన పూర్వీకులుగోత్ర విధానాన్ని ఎలా ఏర్పాటు చేశారో గమనించండి.

మీరు పూజలో కూర్చున్న ప్రతిసారీ, పూజారి మీ గోత్రం గురించి ఎందుకు అడుగుతారో మీకు తెలుసా? మీకు తెలీదు కాబట్టి అది చాదస్తం అనుకుంటున్నారు??

గోత్రం వెనుక ఉన్న శాస్త్రం మరేమిటో కాదు- జీన్-మ్యాపింగ్ అని ఈమధ్య కాలంలో బాగా ప్రాచుర్యపొందిన అధునాతన శాస్త్రమే!గోత్రవ్యవస్థ అంటే ఏమిటి ?

మనకు ఈ వ్యవస్థ ఎందుకు ఉంది?

వివాహాలకు ఇది చాలా ముఖ్యమైనదిగా మనము ఎందుకు భావిస్తాము? కొడుకులకు ఈ గోత్రం ఎందుకు వారసత్వంగా వస్తుంది మరి కుమార్తెలు ఎందుకు రాదు?

వివాహం తర్వాత కుమార్తె గోత్రం ఎలా / ఎందుకు మారాలి?

తర్కం ఏమిటి?

ఇది మనము అనుసరించే అద్భుతమైన జన్యు శాస్త్రం. మన గోత్ర వ్యవస్థ వెనుక జన్యుశాస్త్ర వ్యవస్థ ఎలా పనిచేస్తుందో చూద్దాం!

గోత్రమ్ అనే పదం రెండు సంస్కృత పదాల నుండి ఏర్పడింది.

మొదటి పదం 'గౌ'- అంటే ఆవు, రెండవ పదం 'త్రాహి' అంటే కొట్టం గోత్రం అంటే 'గోశాల' అని అర్థం.

జీవశాస్త్రపరంగా, మానవ శరీరంలో 23 జతల క్రోమోజోములు ఉన్నాయి. వీటిల్లో సెక్స్ క్రోమోజోములు (తండ్రి నుండి ఒకటి మరియు తల్లి నుండి ఒకటి) అని పిలువబడే ఒక జత ఉంది. ఇది వ్యక్తి(ఫలిత కణం) యొక్క లింగాన్ని (gender) నిర్ణయిస్తుంది. గర్భధారణ సమయంలో ఫలిత కణం XX క్రోమోజోములు అయితే అమ్మాయి అవుతుంది, అదే XY అయితే అబ్బాయి అవుతాడు. XY లో - X తల్లి నుండి మరియు Y తండ్రి నుండి తీసుకుంటుంది. ఈ Y ప్రత్యేకమైనది మరియు అది X లో కలవదు. కాబట్టి XY లో, Y X ని అణచివేస్తుంది , అందుకే కొడుకు Y క్రోమోజోమ్లను పొందుతాడు. ఇది మగ వంశం మధ్య మాత్రమే వెళుతుంది. (తండ్రి నుండి కొడుకు మరియు మనవడు ముని మనవడు ... అలా..).

మహిళలు ఎప్పటికీ Y ను పొందరు. అందువల్ల వంశవృక్షాన్ని గుర్తించడంలో జన్యుశాస్త్రంలో Y కీలక పాత్ర పోషిస్తుంది. స్త్రీలు ఎప్పటికీ Y ను పొందరు కాబట్టి స్త్రీ గోత్రం తన భర్తకు చెందినది అవుతుంది. అలా తన కూతురి గోత్రం వివాహం తరువాత మార్పు చెందుతుంది.

ఒకే గోత్రీకుల మధ్య వివాహాలు జన్యుపరమైన రుగ్మతలను కలిగించే ప్రమాదాన్ని పెంచుతాయి...

గోత్రం ప్రకారం సంక్రమించిన Y క్రోమోజోమ్లు ఒకటిగా ఉండకూడదు ఎందుకంటే అది లోపభూయిష్టమైన ఫలిత కణాలను సక్రియం చేస్తుంది..... ఇదే కొనసాగితే, ఇది పురుషుల సృష్టికి కీలకమైన Y క్రోమోజోమ్ పరిమాణం మరియు బలాన్ని తగ్గిస్తుంది..... కొన్ని సందర్భాలలో
నశింపజేస్తాయి,ఈప్రపంచంలోYక్రోమోజోమ్ లేనట్లయితే, మగజాతే అంతరించిపోయేలా చేస్తుందికాబట్టి టి గోత్రవ్యవస్థ జన్యుపరమైన లోపాలను నివారించడానికి మరియు Y క్రోమోజోమ్ను రక్షించడానికి ప్రయత్నించే ఒక పద్ధతే స్వగోత్రం. అందుకనే స్వగోత్రీకుల మధ్య వివాహం నిషేధించారు...మన మహాఋషులచే సృష్టించబడ్డ అద్భుతమైన బయో సైన్స్ గోత్రం. ఇదమన భారతీయ వారసత్వ సంపద అని నిస్సందేహంగా చెప్పవచ్చు..

మన ఋషులు వేలాది సంవత్సరాల క్రితమే _ "GENE MAPPING" _ క్రమబద్ధీకరించారు. అందుకనే ఈసారి ఎవరైనా గోత్రమని అంటే చాదస్తం అని కొట్టి పడేయకండి ...... ప్రవర తో సహా చెప్పండి..

*సేకరణ —జె వి చంద్రబాబు*

# ఐక్యవేదిక విశేషాలు

## 50 సమావేశాలు పూర్తి చేసిన ఐక్యవేదిక

ఐక్యవేదిక 2021 సెప్టెంబరు 25 శనివారం నాడు 50వ వారాంతపు సమావేశాన్ని నిర్వహించినపుడు, ఒక రకమైన గోల్డెన్ జూబ్లీని పూర్తి చేసింది. ప్రతి సమావేశంలో సగటున 20-30 మంది సభ్యుల హాజరుతో, మన సంఘంలోని 300 మందికి పైగా సభ్యులు ఐక్యవేదిక కార్యక్రమాల్లో పాలు పంచుకొన్నారు.

ఈ సమావేశంలో చర్చించిన అంశం 'మన వ్యాపారంలో ఎంఎస్ ఎంఈ పాత్ర'. అతిథి వక్త బిఆర్ బాబు.

సెప్టెంబర్ 11, 2021న జరిగిన మరో మునుపటి సమావేశంలో, మన సంఘం యువతపై దృష్టి సారించగా భరత్ వికాస్ చొరవతో అనేక మంది యువ సభ్యులు హాజరైనారు.

కార్యక్రమాల విషయానికొస్తే, మన సంఘంలో ఉపాధి ఆవశ్యకతలను మదింపు చేయడం కొరకు ఒక ఆన్ లైన్ సర్వేని ప్రారంభించాం. ఐక్యవేదిక జట్టుకు తాజా చేరిక అయిన శ్రవణ్ రాయగడ ఈ ప్రయత్నానికి నాయకత్వం వహిస్తున్నారు.

సంబంధిత పరిణామంలో, నరసింహారావు చొరవ తీసుకోవడంతో, క్రమం తప్పకుండా వాట్సప్ లో 'కరెంట్ అఫైర్స్' పిడిఎఫ్ లను విడుదల చేస్తున్నాము.

'కమ్యూనిటీ బిజినెస్ ప్లాట్ ఫారం' పై పనిచేసే టీమ్ కూడా ఉత్సాహంగా ముందుకు వెళుతోంది. త్వరలో ఉపయోగకరమైన కార్యక్రమాలను ఈ టీం నుంచి మనం ఆశించవచ్చు.

## లేఖ బృందం

**ముఖ్య సంపాదకులు**


చంద్రబాబు జేవీ
80748 00939,
jvcbabu@gmail.com

**ప్రచురణ కర్త**


నరహరినాథ్ శేఖరమంత్రి
98814 03533
naraharinath@hotmail.com

**సహ సంపాదకులు**


వందన ఆదివిష్ణు
80560 18566


చంద్రమౌళి డబ్బీరు
70139 42649


అవిలాల శ్రీధర్
70757 35811


రవి కరకవలస
96522 33372

**గౌరవ సంపాదకులు**


సదాశివుని లక్ష్మణ రావు
92477 83307

**ఉప సంపాదకులు**


అనంత ప్రసాద్ డొంకాడ
99634 36716

**ప్రతినిధులు**


నరేష్ దశిమంత్రి
ప్రజా సంబంధాలు
96405 67625


నరసింహారావు మంత్రి
ముఖాముఖీ సమన్వయకర్త
87127 15448


సత్యనారాయణ మూర్తి పి.
ఆంధ్ర ప్రదేశ్/తెలంగాణ
95058 13468


బాల గంగాధర్ మంత్రి
ప. బెంగాల్
90467 86101


మహేశ్వర్ నాగమంత్రి
ఛత్తీస్ గఢ్
98930 31580


శ్రీనివాస లుంబూరు
ఛత్తీస్ గఢ్
78694 79400

## వివిధ కార్యక్రమాల్లో ఐక్యవేదిక సభ్యులు










ఎగువ ఎడమ నుండి సవ్యదిశలో: భరత్ వికాస్, రాజేష్ అంపాలం, కిరణ్ శ్రీనివాస్, ప్రదీప్ చంద్ర బెహరా, దుర్గా చరణ్, చేతన్ కుమార్, సందీప్ కొట్టకి, మరియు శ్రవణ్ రాయగడ.

## అంతర్జాలంలో ఐక్యవేదిక

https://skiv.online
https://sistakaranam.org

https://skiv.online/VivahaVedika

https://www.facebook.com/sistakaranam.community

https://www.instagram.com/sistakaranamikyavedika/

https://www.youtube.com/channel/UC7k8ebZmWxbBxj3m69x4OVQ

## లేఖ పిలుస్తోంది


మన శిష్టకరణ సభ్యులందరి మధ్య అనుసంధానాన్ని పునర్నిర్మించడం, మన సమిష్టిభావనను పెంపొందించడమే ఈ వార్తాలేఖ వెనక ఉన్న ముఖ్యోద్దేశం. మీ అభిప్రాయాలను వ్యక్తం చేయడానికి, విజయాలను పంచు కోవటానికి మరి వార్తలను పంచు కోవడానికి ఈ లేఖ వేదికగా పనిచేస్తుంది.

ఈ లేఖ PDF ఫార్మెట్ లో వస్తుంది. మీ తరుపున మీకు తెలిసిన మన కమ్యూనిటీ సభ్యులతో అది పంచుకోవాలని మా అభ్యర్థన.

మీలో ప్రతి ఒక్కరూ కూడా లేఖకు సహకారం అందించడాన్ని స్వాగతిస్తున్నాం. మీరు ఏదైనా పంచుకోవాలని అనుకున్నా, లేదా ప్రతి సంచికకు కంట్రిబ్యూషన్ చేయాలని కోరుకున్నా, మమ్మల్ని సంప్రదించండి.

ప్రత్యేక అనుబంధ సంచిక

# ఉపాధ్యాయుల దినం వార్తలు




## మంత్రి గారి చేతుల మీదుగా సత్కారం

జర్నలిజానికి అంకితభావంతో పనిచేస్తూ తన నాయకత్వ లక్షణాలతో జర్నలిస్టు సంఘాల ముఖ్య నాయకుడిగా ఎదిగిన శ్రీ రఘుపాత్రుని నాగరాజు పట్నాయక్ గారికి గౌరవ మంత్రివర్యులు శ్రీ ముత్తంశెట్టి శ్రీనివాస్ గారి చేతుల మీదుగా గురుపూజోత్సవ దినోత్సవ సందర్భంగా సన్మానించడం జరిగింది. ఇలాంటి సత్కారాలు మరెన్నో పొందాలని ఆకాంక్షిస్తూ.



## ఉత్తమ ఉపాధ్యాయులుగా శ్రీ రావిపల్లి వాసుదేవరావు

టీచర్స్ డే సందర్భంగా 5-9-2021 నాడు లయన్స్ క్లబ్ పార్వతీపురం వారిద్వారా ఉత్తమ ఉపాధ్యాయులుగా సన్మానం అందుకుంటున్న శిష్టకరణ ఉపాధ్యాయులు శ్రీ రావిపల్లి వాసుదేవరావు, స్కూల్ అసిస్టెంట్ (బయాలజీ టీచర్), జడ్ పి హెచ్ స్కూలు, కోటిపాం వారికి లేఖ తరుపున అభినందనలు. ఈ కార్యక్రమానికి పోలుమహంతి ఉమా మహేశ్వర రావు అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ శిష్టకరణ సంఘం మరియు కార్యవర్గ సభ్యులు, ముఖ్య అతిథి గా శ్రీ భావన, సబ్ కలెక్టర్ హాజరు అయ్యారు.


Invitation

LIONS CLUBS INTERNATIONAL
Dist. - 316A Region - IV, Zone - II
Club No. : 026557
We Serve

LIONS CLUB
PARVATHIPURAM

Cordially invites you for the felicitation of "Best Teachers" on the eve of

"TEACHER'S DAY"

Held on 5th September 2021, Sunday at 06.30 p.m.
at our Lions Kalyana Mandapam, Parvathipuram.
Kindly attend to the function and make it a grand success

CHIEF GUEST
Ms. Bhawna, (IAS)
Sub Collector, Parvathipuram

Felicitation to the Best Teachers :
Sri ANTIPETA MINNA RAO, M.A., B.Ed. (Politics)
T.R.M.M.G.H. School, Parvathipuram
Smt. KONA LAKSHMI, M.Sc., B.Ed.
S.A Maths, Z.P.H School, Nidagallu
Sri RAVIPALLI VASUDEVA RAO
S.A(Biology), Z.P.H.School, Kotipam

L.E.M. School Best Teachers :
Smt. M. Kalyani, M.A., B.Ed.
Sri. V. Markendayulu, P.E.T

President : Ln. G. Madhava Rao, MJF
Secretary : Ln. Ch. Krishnamurthy, MJF
Treasurer : Ln. Y. Nirmala Kumari

## కరస్పాండెంట్‌ను సత్కరించిన పాఠశాల సిబ్బంది

శ్రీకాకుళం పట్టణంలోని ప్రముఖ కాన్వెంట్లలో ఒకటైన న్యూసెంట్రల్ స్కూల్ కరెస్పాండెంట్ శ్రీ పోలుమహంతి శ్రీకాంత్ గారు మరియు వారిసతీమణి ఉపాధ్యాయిని శ్రీమతి పోలుమహంతి శ్రీదేవి దంపతులకు 5-9-2021 నాడు గురుపూజాదినోత్సవం సందర్భంగా వారి ఉపాధ్యాయ మరియు ఉపాధ్యాయేతర సిబ్బంది ఘనంగా సన్మానించారు. శ్రీ పోలుమహంతి శ్రీకాంత్ గారు ప్రముఖులు రెడ్ క్రాస్ ఛైర్మన్ శ్రీ పోలుమహంతి జగన్మోహనరావుగారి తనయుడు. వీరికి లేఖ తరుపున అభినందనలు తెలుపుదాం.




## వాకర్స్ క్లబ్ వార్షికోత్సవం - గురువులకు సత్కారం

శ్రీకాకుళం పట్టణంలోని వాకర్ ఇంటర్నేషనల్ ఆదిత్య వాకర్స్ క్లబ్ 17 వ వార్షికోత్సవం 5-9-2021 నాడు శ్రీకాకుళం ఆర్ అండ్ బి అతిథి గృహం వద్ద వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ పోలు మహంతి ఉమా మహేశ్వర రావు ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. గత 17 సంవత్సరములు గా క్లబ్ నిర్వర్తిస్తున్న సామాజిక కార్యక్రమాలు క్లబ్ అధ్యక్షులు శ్రీ బురిడి గౌరీ శంకర్ గారు సభకు తెలియజేశారు. వాకర్స్ ఇంటర్నేషనల్ సంస్థలు ఈ ఏడాది ప్రత్యేక గుర్తింపు లభించిన అందుకు ఆదిత్య వాకర్స్ క్లబ్ ని డాక్టర్. శ్రీనివాస్ పట్నాయక్ అభినందించారు. క్లబ్బు నిర్వర్తిస్తున్న సామాజిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నా వాకర్ సభ్యులు జి ఆర్ జి నాయుడు, రొక్కం నారాయణ ద్వారా సేవలను కొనియాడారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మహిళా కళాశాల అధ్యాపకులు డాక్టర్ రామ జోగి నాయుడు గారు మరియు వి వి రమణ మూర్తి మాస్టర్ గారిని ఘనంగా సత్కరించారు. చార్టెడ్ అకౌంటెంట్ శ్రీ గొలివి ప్రసాద్ గారు, నారాయణ నాయుడు, మన్మథరావు పేట గణేష్ స్వామి, కాంతారావు, కొండబాబు కృష్ణారావు, NP J ప్రేమ్ కుమార్, డి.ఈ. అప్పారావు, గృహ నిర్మాణశాఖ వారు పాల్గొన్నారు.



## డా. కృష్ణకు జాతీయ గురు సమ్మాన్ అవార్డు

డాక్టర్ కృష్ణకు భరత్ జ్యోతి గురు గౌరవ్ విద్య రతన్ అవార్డ్ 2021 (నేషనల్ గురు సమ్మన్ అవార్డ్స్ 2021) MVLA ట్రస్ట్, ముంబై ద్వారా 5 సెప్టెంబర్ 2021 న ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా వర్చువల్ మోడ్ ద్వారా లభించింది.



## ఉత్తమ ఉపాధ్యాయునిగా శ్రీ గౌరిప్రసాద్

విజయనగరం జిల్లా డెంకాడమండలం రఘుమండ జిల్లాపరిషత్ స్కూలు లో స్కూల్ అసిస్టెంట్ (హిందీటీచర్) గా పనిచేస్తున్న శ్రీ గుణుపురం గౌరిప్రసాద్ గారికి ఉత్తమ ఉపాధ్యాయునిగా 5-9-2021 నాడు గురుపూజోత్సవం సందర్భంగా అవార్డుతో సత్కరించిన సందర్భంగా, హృదయపూర్వక అభినందనలు లేఖ తరుపున.




# ఉపాధ్యాయుల దినం వార్తలు

## నాటి మేటి నరసింహం మాస్టర్, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయులు

తంగుడుబిల్లి, నెల్లిమర్ల మండలం వాసి స్వర్గీయ శ్రీ పట్నాయకుని నరసింహం మాస్టర్ గారికి శ్రీ సర్వేపల్లి రాధకృష్ణన్ గారి చేతులమీద జాతీయ ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డ్ పొందారు 30/11/1961 లో.




## గండ్రేటి కుటుంబంలో అందరూ ఉపాధ్యాయులే

నేల్తేరు గ్రామానికి చెందిన గండ్రేటి నర్సింహ మూర్తి పదవి విరమణ చెంది పరమపదించారు. అతనికి నలుగురు కొడుకులు. అందరూ విద్యావంతులే. తండ్రి గారి పేరు నిలబెట్టుకుని అతని అడుగుజాడల్లో నడుచుకునే వారు, పెద్ద కుమారుడు సుదర్శన్ పట్నాయక్ మండల లిటరసీ ఆర్గనైజర్గా తన వంతు సేవలు అందించారు, ప్రస్తుతం ఆయన చీడికాడ మండలం లో ప్రధానోపాధ్యా యుడిగా పనిచేస్తున్నారు. తరువాత రెండో స్థానంలో గల రమణ రమేష్ ఆనందపురం హై స్కూల్ లో విద్యా వాలంటీర్ గా విశిష్ట సేవలు అందించారు. మూడవ కుమారుడు రవి కిషోర్ పలు ప్రైవేటు సంస్థల్లో ఉపాధ్యాయునిగా, ప్రిన్సిపల్ గా వ్యవహరించారు. జర్నలిస్టుగా కూడా సేవలు అందిస్తున్నారు. నాల్గవ కుమారుడు రామ్ సురేష్ విశాఖ కే డి పి ఎం హైస్కూల్లో లెక్కల మాస్టర్ గా పని చేస్తున్నారు. ఆనందపురం లోకి వచ్చిన ఎవరైనా మాస్టర్ పేరు చెబితే చాలు వారికి బ్రహ్మరథం పట్టి ఇంటికి చేరధేస్తారు. విషయం ఏమిటంటే గురుపూజోత్సవం సందర్భంగా మననం చేసుకునేందుకే.



## ఆదర్శవంతమయిన అమరులైన ఉపాధ్యా యులు

మిస్టర్ కల్లేపల్లి ప్రకాష్ ఉపాధ్యాయ దినోత్సవం రోజున మా కులం గొప్ప ఉపాధ్యాయుల జ్ఞాపకాలు పంచుకున్నారు


1) దివంగత శ్రీ కల్లేపల్లి రామమారావు పట్నైల్ -1958

2) దివంగత శ్రీ బలివాడ సత్యనారాయణ-కోటబమ్మలి

3) దివంగత శ్రీ పట్నాయకుని రమణమూర్తి

4) దివంగత శ్రీ బలివాడ సత్యనారాయణ-అచ్యుతాపురం

వీరికి లేఖ తరుపున అశ్రు నివాళి




## శిష్ట కరణం జాతరత్నం - అల్లువాడ

శ్రీమతి కీర్తి పట్నాయక్ గారి యొక్క శ్రీదేవి విజ్ఞాన జ్యోతి పారిష్కర్ చారిటబుల్ ట్రస్ట్ 5-9-2021 ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా, ముఖ్య అతిథి శ్రీ జియాని శ్రీధర్, డిప్యూటీ మేయర్, జి.వి.ఎం.సి. విశాఖపట్నం వారి సమక్షంలో, సత్కరించినందుకు విజయనగరం జిల్లా పార్వతిపురం మండలం రామభద్రపురం పట్టణానికి చెందిన మన శిష్టకరణం, అంకితభావం గల ఉపాధ్యాయుడు, శ్రీ అల్లువాడ వెంకట రామారావు గారికి అభినందనలు తెలియజేస్తున్నాం.

అల్లువాడ వెంకట రామారావు పుట్టినరోజు 02/03/1942. మెట్రిక్యూలేషన్ ఆంధ్ర యూనివర్సిటీ. 1964 -66 లో సెకండరీ గ్రేడ్ ట్రైనింగ్, విశాఖపట్నం. మొదట ముంచుంగపుట్ మండలంలో సెకండరీ గ్రేడ్ టీచర్ గా జాయిన్ అయ్యారు.

తరువాత చింతపల్లి మండలం ఎర్రబొమ్మలు అనే కుగ్రామం లో, చాలా కాలం పనిచేసారు. ఆ గ్రామానికి సైకిల్ కూడా పోయే పరిస్థితి లేదు. ఆ రోజుల్లో 3 గడ్డలు 3 కొండలు ఎక్కి ఆ గ్రామానికి వెళ్ళాలి.

గిరిజన కుటుంబం వద్దకు వెళ్లివాళ్ళ పిల్లలను స్కూల్ కు పంపించమని వాళ్లకు అర్ధమయ్యేలా చెప్పేవారు. అతను సర్వీస్ మొత్తం గిరిజనులకు సేవలోనే గడిచిపోయింది. వాళ్ళు బాగుపడితేనే అభివృద్ధి సాధ్యం అని అతను నమ్మకం.

తరువాత బి.ఎడ్ పూర్తి చేసి చేసి జి. మాడుగుల లో స్కూల్ అసిస్టెంట్ గా చేరారు 4 సంవత్సరాలు తరువాత ఎం.ఏ.ఓ. (మండల్ ఎడ్యుకేషన్ ఆఫీసర్) గా సేవలు అందించారు.


తరువాత హై స్కూల్ హెడ్ మాస్టర్ గా కొద్దీ కాలం పని చేసి, 2000 లో రిటైర్ అయ్యారు. శిష్ట కరణం జాతి రత్నం. నిజమైన భారతీయుడు. అలువాడ వెంకట రామారావు గారు.

వీరు అల్లువాడ హరికిశోర్ హైదరాబాద్ వారి తండ్రిగారు.

*సంకలనం-జె వి చంద్రబాబు*



## ఉపాధ్యాయ దినోత్సవ సైకత శిల్పం




ఉపాధ్యాయ దినోత్సవ సైకత శిల్పం

– శిల్పి: సుదర్శన్ పట్నాయక్